ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 19-08-2026 పేజీలు : 16


## విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం

# తక్షణం స్పందించాలి

- విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి
- సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు: యూఎస్ఎఫ్ఐ

దుండిగల్, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు.

14 పేజీలో...

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లు సీజ్

-ఎస్సై కిరణ్ కుమార్

రాజోళి ఆగస్టు 18 విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ గ్రామ పరిధిలోని తుంగభద్ర నుండి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న 2 ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న



# శిలాఫలకానికే పరిమితమైన రూ.94.50 లక్షల రహదారి

- ఏళ్లుగా పూర్తికాని బీటీ రోడ్డు.. నిత్యం ప్రమాదాల బారిన వాహనదారులు
- ఇంకెంత మంది ప్రాణాలు బలికావాలి? అధికారులపై స్థానికుల ఆగ్రహం

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 18: షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో నాట్కో పరిశ్రమ నుంచి దుస్కల్--కోల్‌బాయ్ తండా వరకు ఉన్న బీటీ రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, పరిశ్రమల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





6 పేజీలో...

## కృష్ణకుంజ్ గార్డెన్ వద్ద గంజాయి

# గుట్టురట్టు



- 22 కిలోల 250 గ్రాముల గంజాయి స్వాధీనం
- జీడిమెట్ల పోలీసుల వలలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు
- పురుషుడితో పాటు మహిళ అరెస్టు
- విశ్వసనీయ సమాచారంతో పక్కా నిఘా
- పంచుల సమక్షంలో గంజాయి స్వాధీనం
- నిందితులపై మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు
- అక్రమ రవాణా వెనుక ఉన్న వారిపై కొనసాగుతున్న ఆరా!

కుత్బుల్లాపూర్, ఆగస్టు 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జీడిమెట్ల పోలీసులు చేపట్టిన నిఘాలో భారీగా గంజాయి పట్టుబడింది.

2లో...

# సీతారాంపూర్‌లో అక్రమంగా మట్టి తరలింపు

- ప్రభుత్వ ఆదాయానికి గండి
- తూ తూ మంత్రంగా అధికారుల ఆదేశాలు

షాబాద్: ఆగస్టు 18(విజన్ ఆంధ్ర) మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారుల ఆదేశాలు, హెచ్చరికలకు ఎలాంటి విలువ లేకుండా మట్టి తరలింపు కొనసాగుతోందని ప్రజలు వాపోతున్నారు. గ్రామ పరిధిలో మట్టి తరలింపు జరుగుతున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ మట్టి తరలింపుతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపును



అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీతారాంపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# పేదల కోసం భూలక్ష్మి పథకం



- మేము అధికారంలోకి రాగానే ఒక్కో కుటుంబానికి ఎకరం భూమి పంపిణీ చేస్తాం
- రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలంటే మళ్లీ భూ పంపిణీ జరగాలి
- పేదలకు భూములు పంచాల్సింది పోయి వారి అసైన్డ్ భూములను లాక్కుంటున్నారు
- రాష్ట్రంలో రేవంత్ రాక్షస రాజ్యం (ఆర్ఆర్ఆర్) నడుస్తోంది
- ముఖ్యమంత్రి కుటుంబం తెలంగాణ భూమాతను చెరబట్టింది
- రేవంత్ రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. అమలు చేసేది ఆటవిక న్యాయం
- 22ఏ ద్వారా ప్రభుత్వం భూ దోపిడీకి రాచమార్గం వేసుకుంటోంది
- సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ద్వారా సామాజిక న్యాయం గురించి సీఎం మాట్లాడాల్సిన అనివార్యత కల్పించాం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

7 పేజీలో...

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## 376వ జయంతి వేడుకల్లో వక్తల పిలుపు

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**

**376వ జయంతి వేడుకల్లో వక్తల పిలుపు**

**- కౌండిన్య మహా ముని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



జీడిమెట్ల, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): సుభాష్‌నగర్ 130వ డివిజన్ పరిధిలోని సూరారం 60 గజాల వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని కౌండిన్య మహా ముని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలె శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, ప్రజల కోసం ఆయన పాటుపడిన విధానాలను గుర్తుచేసుకున్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు మంగ, కౌండిన్య మహా ముని గౌడ సంఘం సభ్యులు, ఆర్జీకే ప్రెసిడెంట్ శివగౌడ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

# కృష్ణకుంజ్ గార్డెన్ వద్ద గంజాయి గుట్టురట్టు

- 22 కిలోల 250 గ్రాముల గంజాయి స్వాధీనం
- జీడిమెట్ల పోలీసుల వలలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు
- పురుషుడితో పాటు మహిళ అరెస్టు
- విశ్వసనీయ సమాచారంతో పక్కా నిఘా
- పంచుల సమక్షంలో గంజాయి స్వాధీనం
- నిందితులపై మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు
- అక్రమ రవాణా వెనుక ఉన్న వారిపై కొనసాగుతున్న ఆరా!

కుత్బుల్లాపూర్, ఆగస్టు 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జీడిమెట్ల పోలీసులు చేపట్టిన నిఘాలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణకుంజ్ గార్డెన్ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 22 కిలోల 250 గ్రాముల గంజాయి బయటపడింది. గంజాయిని కలిగి ఉన్న మహారాష్ట్రకు చెందిన ఓ పురుషుడు, ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని జల్నా రైల్వే స్టేషన్ సమీపంలోని సోనాల్‌నగర్‌కు చెందిన సురేష్ లక్ష్మణ్ పవార్ (41), సురేఖ అంకుశ్ రాయంద్రే (39) గంజాయిని కలిగి ఉన్నట్లు గుర్తించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వీరిపై నిఘా పెట్టిన పోలీసులు సమాచారం నిర్ధారించుకున్న అనంతరం అదుపులోకి తీసుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా గంజాయి లభ్యమైంది.

**పంచుల సమక్షంలో స్వాధీనం**

నిందితుల నుంచి లభించిన గంజాయితో పాటు ఇతర వస్తువులను పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

**రవాణా వెనుక ఎవరెవరు?**

ఈ ఘటనపై జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 773/2026గా కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల నిరోధక చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? కుత్బుల్లాపూర్‌కు ఎందుకు తరలించారు? ఎక్కడికి పంపించేందుకు సిద్ధమయ్యారు? ఈ వ్యవహారం వెనుక మరెవరైనా ఉన్నారా? అన్న కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. భారీ మొత్తంలో గంజాయి పట్టుబడటంతో దీని వెనుక ఉన్న సరఫరా గొలుసును ఛేదించడంపై పోలీసులు దృష్టి సారించారు. నిందితుల నుంచి లభించే సమాచారం ఆధారంగా మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జీడిమెట్ల పోలీసులు స్పష్టం చేశారు.

# రాత్రి బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

## రీజియన్ ఆర్ ఎం కు విన్నతి పత్రం అందజేస్తున్న సిరిపురం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి



విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నిలిచిపోయిన నైట్ హాల్ టు బస్ సర్వీస్ లో పునరుద్ధరించాలని కోరుతూ సిరిపురం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి టీ జి ఎస్ ఆర్ టి సి మెదక్ రీజియన్ ఆర్ ఎం కు వినతి పత్రం అందజేశారు గత వారం రోజుల నుండి నైట్ హార్ట్ బస్ సర్వీస్ రాకపోవడంతో సిరిపుర పరిసర గ్రామాల నుంచి పటాన్చెరువు జోగిపేట్ తదితర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు కార్మికులు, విద్యార్థులు ఇతర ప్రయాణికులు ఇబ్బందులు కు గురి అవుతున్నారని ఆయన తెలిపారు గతంలో పటాన్చెరువు నుండి రాత్రి 11:40 నిమిషాలకు చేరుకొని తెల్లవారుజామున 4:50 కి తిరుగు ప్రయాణం చేసేదాని ఆయన తెలిపారు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తిరిగి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చూస్తానని రీజినల్ ఆర్ఎంవో తెలిపారని సర్పంచ్ భూపాల్ రెడ్డి అన్నారు

# అన్యాయాలను ఎదిరించి అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ధీరుడు పాపన్న గౌడ్

**- పాపన్న గౌడ్ ఆశయాలు అందరికి స్ఫూర్తి దాయకం.**

**- ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.**

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.**

**- పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,గౌడ నాయకులు.**

**- నందిగామలో ఘనంగా బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ 376 వ జయంతి వేడుకలు.**

నందిగామ:ఆగస్టు 18(విజన్ ఆంధ్ర న్యూస్) : అన్యాయాలను ఎదిరించి అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ధీరుడు పాపన్న గౌడ్ అని, పాపన్న గౌడ్ ఆశయాలు అందరికి స్ఫూర్తి దాయకమని, ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.గోల్కొండ ఖిల్లాపై జెండా ఎగురవేసిన పాలించిన తొలి బహుజన విప్లవ వీరుడు, బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం నాయకులు,గౌడ సంఘం యువజన నాయకులు అగ్గి మహేష్ గౌడ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు,బహుజన సమాజ అభ్యున్నతికి ఆయన



అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ దొరల అరాచకాలను,మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడని,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడని,ఆ మహనీయుడికి ఘనంగా నివాళు లు అర్పిచడం విశేషమన్నారు. సామాన్యుడి చేతిలో రాజ్యాధికారం ఉండాలనే సంకల్పంతో అన్యాయాలను ఎదిరించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. అణగారిన వర్గాల మధ్య నుంచి వచ్చి ఎదిగి,వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు పాపన్న గౌడ్ అన్నారు. సుమారు మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక అసమానతలు,దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని,ఒక చారిత్రక తిరుగుబాటని,సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడన్నారు. బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా పేదల పక్షాన నిలిచి మొఘల్ సామ్రాజ్యాన్ని ధైర్యంగా ఎదిరించిన సాహస యోధుడన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుందారపు వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్, బీజేపీ నాయకులు దేపల్లి అశోక్ గౌడ్,నందిగామ గౌడ సంఘం నాయకులు అగ్గి అంజయ్య,ఎదిరే శ్రీకాంత్ గౌడ్,చించేటి కృష్ణ గౌడ్,బంట్రపు జంగయ్య గౌడ్,బంట్రపు లింగం గౌడ్, పాలమాకుల పెంటయ్య గౌడ్,పాశం బాల్ రాజ్ గౌడ్,ఎదిరే శ్రీహరి గౌడ్,పాశం వెంకటేష్ గౌడ్, చించేటి శేఖర్ గౌడ్,చించేటి శివకుమార్ గౌడ్, చించేటి బాల్ రాజ్ గౌడ్,సారా వెంకటేష్ గౌడ్, బాల్ శెట్టి సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376 వ జయంతి వేడుకలు

విజన్ ఆంధ్ర హత్నూర ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన దీశల దొరల అరాచకాలను దౌర్జన్యాలను బెదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన ధీరుడు సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆచార్యులు ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళులు అని పలువురు రాజకీయ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి దేవులపల్లి సర్పంచ్ మల్లేశం ఉప సర్పంచ్ పండరి బిఆర్ఎస్ నాయకులు శ్రీహరి శ్రీకాంత్ గౌడ్ పరమేష్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ కృష్ణ గౌడ్ సురేష్ గౌడ్ వాసుదేవ్ గౌడ్ మల్లేశం వార్డు సభ్యులు మహేందర్ గౌడ్ శ్రీకాంత్ మాణిక్యం గౌడ్ పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట




**షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ బి శంకరయ్య వెల్లడి**

షాద్ నగర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 18: షాద్‌నగర్ బుగ్గారెడ్డి గార్డెన్స్‌లో షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్, ఫ్యూచర్ సిటీ ఆధ్వర్యంలో డ్రైవర్లు, వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి. శంకరయ్య మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ.... డ్రైవింగ్ చేయొద్దని, మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, మోటార్ వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అన్నారు. ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో మానవ తప్పిదాలే ప్రధాన కారణమని, డ్రైవింగ్ సమయంలో పూర్తి దృష్టి రోడ్డుపైనే ఉండాలని సూచించారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, ప్రాణాల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, ఏఎస్ఐ ఆర్. రవీందర్, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌడ సంఘ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక బహుజన రాజు మొగల్ రాజులను ఎదిరించి తెలంగాణలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి గోల్కొండ కోటపై జెండా ఎగర వేసిన తెలంగాణ వీరుడు బహుజన బాంధవుడు ఆడిత పిడిత జనాల ఆరాధ్యుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లగచర్ల గ్రామ సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్ పంచాయతీ సెక్రటరీ మోహన్ కుమార్ బిఎల్ఓ అరుణ గౌడ సంఘ నాయకులు అమృతయ్య గౌడ్ లక్ష్మయ్య గౌడ్ మొగులయ్య గౌడ్ నరేందర్ గౌడ్ విజయ్ గౌడ్ విజయ్ కుమార్ గౌడ్ మణికంఠ గౌడ్ రాములు గౌడ్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు

# బీఎల్ఏలే కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయి బలం

**పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తలదే కీలక పాత్ర**

**ప్రజలతో మమేకమై కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకుల పిలుపు**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరిష్, దుర్గారావు తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని బీఎల్ఏలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజలకు చేరువగా.. పార్టీకి అండగా**

ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించవచ్చని నాయకులు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి బూత్‌లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నాయకులు సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 284 గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎరుగు రాధాకృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- నిత్యం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**- ఆహ్వానాలు, వినతిపత్రాలతో తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు**



పేట్ బషీరాబాద్ ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటున్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు తమ ప్రాంతాలకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను అందజేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలను సమర్పించారు.

**ప్రజా సమస్యలపై సానుకూల స్పందన**

ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు అందజేసిన వినతిపత్రాలను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ స్వీకరించి, ఆయా సమస్యలను సావధానంగా విన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో...**

నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలతో మమేకమై, వారి అవసరాలను తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన నాయకులు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసేందుకు వచ్చిన వారితో ఆయన ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**భగత్‌సింగ్‌నగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి**



జగద్గిరిగుట్ట, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 366వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆత్మగౌరవం, హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, సమానత్వ భావన, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా వారి స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొనేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బిల్లా వెంకటేష్, రోడా మేస్త్రీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, మోటే శ్రీనివాస్ యాదవ్, అఖిల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ మంజుల్కర్, షాకీర్, చోటు, సలీం, మధు, రఘు, బలరాం తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

అందోల్ ఆగష్టు18 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో చిల్వేర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల గౌడ్స్‌లు మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొఘల్, కుతుబ్‌షాహీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలను, బహుజనులను ఏకం చేసి పాపన్న గౌడ్ సైన్యాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పాపన్న గౌడ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రైతులు అత్యాధునిక పరికరాలను (టెక్నాలజీని)వాడుకోవాలి

**- చేగూర్ పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య.**

**- చేగూరులో డ్రోన్ స్ప్రే పై రైతులకు అవగాహన సదస్సు.**

**- పాల్గొన్న స్థానిక సర్పంచ్ మంకాల శ్రీశైలం.**

నందిగామ:ఆగస్టు 18(విజన్ ఆంధ్ర న్యూస్) : రైతులు అత్యాధునిక పరికరాలను (టెక్నాలజీని) వాడుకోని,అత్యధిక పంటల దిగుబడిలో రాణించాలని చేగూర్ పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య రైతులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో పిఏసీఎస్ చైర్మన్ పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో డ్రోన్ స్ప్రే పై మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చేగూర్ హనుమాన్ దేవాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డ్రోన్ ద్వారా పంటలకు మందులు పిచికారీ చేసే విధానం,దాని ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ దుబ్బ లక్ష్మయ్య, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం,ఉపసర్పంచ్ ఆవులమంద శివ శంకర్, షాద్‌నగర్ ఏఎంసి డైరెక్టర్ ధరూర్ సతీష్,చేగూర్ పిఏసీఎస్ డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్, పిఏసీఎస్ సిఈఓ వెంకటయ్య, వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు జీవన భృతిని వెంటనే మంజూరు చేయాలి

బోథ్. ఆగస్టు 18. (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా బీడీ కార్మికులకు జీవన భృతి వెంటనే మంజూరు చేయాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ సెక్రెటరీ గొండ్ల భోజరాజ్ ముదిరాజ్, జుగ్నక్ మారుతి లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులు 2014 నుండి 2026 వరకు ఈపీఎఫ్ ఉన్నటువంటి బీడీ కార్మికులు దాదాపుగా 12 సంవత్సరాలు గడుస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత బీడీ కార్మికులకు 4000 రూపాయల జీవన భృతి ఇస్తామని చెప్పడం జరిగింది కానీ దానిని అమలు చేయడం లేదని తెలిపారు. బీడీ కార్మికులకు వెంటనే జీవన భృతిని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 2014 ఏడాది కటప్ డేటు తొలగించి ప్యాకర్, టేకేదారులు,



బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్కరికి బీడీ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు గణేష్, తుడసం భీమ్రావు, యంత్రం ధర్మన్న, దిక్కు శోభ, లంక కళ్యాణి, మారిశెట్టి శ్రీనివాస్, బాలే ప్రవీణ్, మార్చెట్టి శ్రీకాంత్, చక్రి శివాజీ, బండారి పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం మోపాలి

**కలెక్టర్ భవేష్ మిశ్రా**

నిజామాబాద్, ఆగస్టు 18 :(విజన్ ఆంధ్ర )పుట్టబోయే శిశువు అమ్మాయా, అబ్బాయా అని తెలియజేసేందుకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టబోయేది ఆడ శిశువు అని నిర్ధారణ చేసి, గర్భవిచ్ఛిత్తికి పాల్పడడం క్షమించరాని నేరమని, ఇది ఎంతో శోచనీయమని అన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపెక్షించకుండా, బాధ్యులపై ఎం.టి.పి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ పరీక్షల నిరోధానికి చేపడుతున్న చర్యల విషయమై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని నివేదికలు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నామ్ కే వాస్తేగా సమావేశాలు నిర్వహించి తీర్మానాలు రాసుకోవడంతోనే సరిపెట్టుకోకుండా, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై క్షేత్ర స్థాయిలో గట్టి నిఘా ఉంచాలని అన్నారు. జనన వివరాలను అనుసరిస్తూ ఆడ, మగ నిష్పత్తిలో ఎక్కువ వ్యత్యాసం ఉంటే, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఈ తరహా వ్యత్యాసం ఎక్కువగా నగరాలు, పట్టణ ప్రాంతాలలోనే కనిపిస్తోందని, దీనిని బట్టి గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగుతున్నట్లు తెలుస్తోందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచితే ఈ తరహా అమానవీయ ఘటనలకు ఆస్కారం ఉండదని సూచించారు. ఎన్ని కఠిన చట్టాలు



ఉన్నా, వాటి అమలు సక్రమంగా లేకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇకపై జిల్లాలో ఎక్కడ కూడా లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు జరుగకుండా గట్టి నిఘా పెట్టాలని, నిబంధలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భం దాల్చిన నాటి నుండి గర్భిణీల వివరాలను పక్కాగా నమోదు చేయాలని, వారిలో ఎంతమందికి కాన్పు జరిగిందన్నది పరిశీలించాలన్నారు. గర్భం దాల్చిన మీదట కాన్పు జరగని కేసులను క్షుణ్ణంగా పరిశీలిస్తే, గర్భ నిర్ధారణ, గర్భ విచ్చిత్తి ఘటనలను గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందని, తద్వారా ఈ చర్యలకు పాల్పడిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కాగా నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే లైసెన్సులు రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి, ఎం.టి.పీ చట్టాలను ఉల్లంఘించడం వల్ల సమాజంలో స్త్రీ, పురుషుల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. పుట్టబోయే శిశువు ఆడ, మగ ఎవరైనా సరే, అందరూ సమానమే అని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, కమిటీ సభ్యులు ఎస్.సిద్దయ్య, బి.ఆంజనేయులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల లక్ష్యం

బోథ్. ఆగస్టు 18. (విజన్ ఆంధ్ర) : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ, ప్రజలతో పోలీసుల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా మంగళవారం సోనాల మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాలు మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని తెల్లవారుజామున నుండి నిర్వహించినట్లు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎన్ వెంకట నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 232 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లు, స్వాధీనం చేసుకున్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చిన ఒక కారును స్వాధీనం చేసుకొని, (బీఎన్ఎస్) సెక్షన్ 318 (4) ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఆసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతం లో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా



అక్రమంగా తరలించడం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలో రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకొని చట్టాన్ని గౌరవించేలా జీవించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవిస్తున్న ఒక నిందితునిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత తెలియజేస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి నిందితుల వద్ద మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని తెలిపారు, నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్డీఎస్ పి. కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు సిహెచ్ రమేష్, బి ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు వి పురుషోత్తం, రమేష్, పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సిర్గాపూర్‌లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

సిర్గాపూర్ ఆగస్ట్ 18 విజన్ ఆంధ్ర : సిర్గాపూర్ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. వేడుకల్లో గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళ్యాణ్‌రామ్ పటేల్, ఉపసర్పంచ్ బిక్షపతి యాదవ్, గ్రామ కార్యదర్శి నరసింహా గౌడ్, సర్పంచ్ శ్యామ్, గౌడ సంఘం అధ్యక్షుడు రాజగౌడ్, సర్వా గౌడ్, మాజీ సర్పంచ్ సాయ గౌడ్‌తో పాటు కృష్ణ గౌడ్, బాలరాజ్ గౌడ్, పండరి గౌడ్, మల్ల గౌడ్, రవి పటేల్, బాబు, బాలు గౌడ్, ఈశ్వర్ గౌడ్, అనిల్ గౌడ్, దీపక్ గౌడ్, అఖిల్ గౌడ్, నాని, వసీం, జబ్బర్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



కుకునూరుపల్లి, ఆగష్టు 18,విజన్ ఆంధ్ర : 376వ సర్దార్ పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, గౌడ సంఘం జెండా ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నాన్-లోకల్ టీచర్ నియామకంపై ఎంఈఓకు వినతి..

కుకునూరుపల్లి, ఆగష్టు 18,విజన్ ఆంధ్ర :

కుకునూరుపల్లి మండల కేంద్రం లోని మండలం కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ప్రి-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ (టీచర్) పోస్టును స్థానికేతరులకు కేటాయించడంపై కుకునూర్ పల్లి గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన నాన్-లోకల్ వ్యక్తిని కాదని, స్థానిక అర్హత కలిగిన అభ్యర్థినే నియమించాలని కోరుతూ మంగళవారం విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు




# నిరుపేద మృతుని కుటుంబానికి తన్నీరు హరీష్ రావు ఆర్థిక సహాయం

**- హరిష్ రావు ఆదేశాలతో పిఎసియస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు**



నంగునూరు మండలం ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బొజనకారి (మోచి) నాగరాజు (52) గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నంగునూరు గ్రామ పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు సమాచారం అందించారు.హరీష్ రావు ఆదేశాల మేరకు నంగునూరు గ్రామ ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సర్పంచ్ సనాధుల బాలపోచయ్య, మాజీ ఎంపీటీసీ చౌడచర్ల జయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తలు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తన్నీరు హరీష్ రావు తరపున మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న హరీష్ రావుకు, గ్రామ ప్రజాప్రతినిధులకు నంగునూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంగునూరు ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, కోల సతీష్ గౌడ్, చింతల కృష్ణయ్య, వార్డు సభ్యుడు ఆరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వారు ఆకాంక్షించారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**- అదనపు కలెక్టర్ భుజంగరావు**

**- ఘనంగా జయంతి వేడుకలు**



నిజామాబాద్, ఆగస్టు 18 :(విజన్ ఆంధ్ర )సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

**- అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం**

**- యంచ వద్ద పుష్కరఘాట్ నిర్మాణానికి అనువైన స్థలం పరిశీలన**



నిజామాబాద్, ఆగస్టు 18 :(విజన్ ఆంధ్ర )గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం యంచ వద్ద పుష్కర ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరైన నేపథ్యంలో కలెక్టర్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులతో ముఖాముఖి భేటీ అయి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యంచ గ్రామ శివారులో ఎక్కడ పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది, అవసరమైన స్థలం అందుబాటులో ఉందా, రవాణా వసతి, ఇతర సదుపాయాలు, భద్రతాపరమైన అంశాలు తదితర వాటి గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అన్ని అంశాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని, ప్రభుత్వం నిర్ధారణ చేసిన ప్రాంతంలోనే పుష్కరఘాట్ నిర్మాణం చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశీలన జరిపిన ప్రాంతంలో ప్రభుత్వ స్థలం ఏమేరకు అందుబాటులో ఉంది, పట్టా భూములు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయన్నది పక్కాగా సర్వే నిర్వహించి వారం రోజుల్లోపు మార్కింగ్ పూర్తి చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించేలా ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పనులను చేపట్టి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర దేవాలయం యంచ గ్రామానికి అత్యంత చేరువలో ఉన్నందున గోదావరి పుష్కర పుణ్య స్నానాల కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున లోటుపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**- అత్తెల్లి అనంత్ రెడ్డి, డా. మల్గారి వైభవ్ రెడ్డి**

**- పాపన్న గౌడ్‌కు బీజేపీ నేతల నివాళి**



చేవెళ్ల, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ వీరుడిగా, బహుజనుల ఆత్మగౌరవ ప్రతీకగా పాపన్న గౌడ్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. నాటి పరిస్థితుల్లోనే ప్రత్యేక రాజ్యాన్ని ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయన సేవలు, పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాసుల నాగరాజు గౌడ్, శివ కుమార్ గౌడ్, నాయకులు పురుషోత్తం రెడ్డి, జయసింహారెడ్డి, అభిలాష్ బాబు, కృష్ణ రెడ్డి, ప్రశాంత్ చారి, అంజన్ కుమార్, చాకలి శ్రీనివాస్, రాజు, రవి, గౌడ సంఘం నాయకులు రాము గౌడ్, రాఘవేందర్ గౌడ్, తాళ్ల సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

నంగునూరు మండలం ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కోల రాజు గౌడ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడని, ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి కోల యాదగిరి గౌడ్, సిద్దేశ్వర గౌడ్‌తో పాటు సంఘ సభ్యులు కోల రాజు గౌడ్, బూరుగు నరసింహులు గౌడ్, కోల సతీష్ గౌడ్, కోల సాయిరాం గౌడ్, కాచగోని నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని పలువురు పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



చేవెళ్ల, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణచివేత, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల ఆత్మగౌరవం, సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జి. మహేందర్ గౌడ్, జె. మహేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాపన్న గౌడ్ వీరత్వం, ధైర్యం, పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యానికి, ఆత్మగౌరవాన్ని కాపాడుకునే సంకల్పానికి పాపన్న గౌడ్ జీవితం ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. యువత పాపన్న గౌడ్ జీవిత చరిత్రను అధ్యయనం చేసి ఆయనలోని నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు.

# శిలాఫలకానికే పరిమితమైన రూ.94.50 లక్షల రహదారి

**ఏళ్లుగా పూర్తికాని బీటీ రోడ్డు.. నిత్యం ప్రమాదాల బారిన వాహనదారులు**

**ఇంకెంత మంది ప్రాణాలు బలికావాలి? అధికారులపై స్థానికుల ఆగ్రహం**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 18: షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో నాట్కో పరిశ్రమ నుంచి దుస్కల్--కోల్‌బాయ్ తండా వరకు ఉన్న బీటీ రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, పరిశ్రమల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2018లో గత ప్రభుత్వం ఎన్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.94.50 లక్షలు మంజూరు చేసి రహదారి అభివృద్ధికి శిలాఫలకం ఏర్పాటు చేసింది. అయితే ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తోంది. కంకర వేసి ... అర్ధాంతరంగా పనులు గాలికి వదిలేశారు. రహదారి నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కంకర పోసినప్పటికీ, ఆ తర్వాత పనులను ముందుకు తీసుకెళ్లకుండా గాలికి వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రహదారి మొత్తం గుంతలు, కంకరతో ప్రమాదకరంగా మారింది. వర్షం పడితే గుంతల్లో నీరు చేరడంతో అవి కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని చెబుతున్నారు.

10 పరిశ్రమల రాకపోకలకు ప్రధాన మార్గం

ఈ రహదారి వెంట అనేక పరిశ్రమలు ఉండటంతో నిత్యం వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పరిశ్రమలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారి అధ్వానంగా ఉండటం వల్ల సమయంతో పాటు వాహనాల నిర్వహణ ఖర్చులు కూడా పెరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు, కార్మికులు గుంతలు తప్పించే క్రమంలో అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి

రహదారి దుస్థితి కారణంగా ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురై గాయాలపాలయ్యారని స్థానికులు చెబుతున్నారు. కొందరు అంగవైకల్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని, సరైన వెలుతురు లేకపోవడంతో గుంతలు, కంకర కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

ఇంకెంత మంది ప్రాణాలు బలికావాలి?

ప్రజలు, పరిశ్రమల కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు రహదారి సమస్యపై ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "ఇంకెంత మంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవాలి.. అధికారుల్లో చలనం రావాలంటే?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.94.50 లక్షల నిధులు మంజూరైనప్పటికీ రహదారి పనులు పూర్తికాకపోవడంపై సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తక్షణమే పనులు పూర్తి చేయాలి





పరిశ్రమల రాకపోకలకు, ప్రజల ప్రయాణాలకు అత్యంత కీలకమైన ఈ రహదారిని అధికారులు తక్షణమే పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి, వాహనదారులకు సురక్షితమైన రహదారి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

## తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరుడు

పెద్ద శంకరంపేట్: ఆగస్టు 18: విజన్ ఆంధ్ర: పెద్దశంకరంపేట్: తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పెద్దశంకరంపేట్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజిక అసమానతలు, కుల వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. సామాన్య ప్రజలు కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలనే భావనతో తన పోరాటాన్ని కొనసాగించారు. సబ్బండ వర్గాలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం అందాలనే ఆలోచనతో ఆయన చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. కుల, మత భేదాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు గౌరవంగా జీవించాలనే సమసమాజ స్ఫూర్తిని పాపన్న గౌడ్ తన పోరాటం ద్వారా చాటిచెప్పారు. ఆయన ధైర్యం, నాయకత్వం, ప్రజల కోసం చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.

పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, బహుజనుల ఐక్యతను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు అన్నారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

తెలంగాణ నేలపై పుట్టిన ధీరుడిగా, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని నాయకులు తెలిపారు.



# 'పశువుల యజమానులపై కేసులు చేస్తాం'

మందమర్రి, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : రహదారులపై పశువులను వొదిలేస్తున్న యజమానులపై కేసులు నమోదు చేస్తామని పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టుకొని గోశాలకు తరలిస్తామని క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక గద్దె రాగడి ఏరియాలోని అమ్మ గార్డెన్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడారు. రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రమాదాలకు పశువులు కారణమవుతున్న నేపథ్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రమాదాలకు కారణమైన పశువుల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే రహదారి ఆనుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని, వాహనాలను సైతం రహదారిపై పార్కింగ్ చేయరాదని సూచించారు. ఎవరైనా పై నిబంధనలను అతిక్రమిస్తే పోలీస్,మున్సిపల్ శాఖలు తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,వార్డు కౌన్సిలర్లు ఆర్నె సంధ్యారాణి,కూతురు ప్రభాకర్,కళ్యాణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్,టిపిఒ రాజ్ కుమార్,సంతోష్,కుమార్,బాలు,క్రాంతి పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్ కు తుడుందెబ్బ పిలుపు

## - షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ బంద్‌కు పిలుపు



ఉట్నూర్, ఆగస్టు 18, (విజన్ ఆంధ్ర) : షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలకు ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో తుడుందెబ్బ నాయకులు బంద్‌కు సంబంధించిన ప్రకటన చేశారు. షెడ్యూల్ ప్రాంతాల్లోని 29 శాఖల ఉద్యోగాలతో పాటు జీవో 3కు సంబంధించిన అంశాలను కలిపి ప్రత్యేక చట్టం రూపొందించాలని నాయకులు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో జీవో న.109 ప్రకారం ఆదివాసీలకు 75 శాతం వాటా కల్పించాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేకంగా డి.ఎస్.సి నిర్వహించాలని, ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, వాణిజ్య సంఘాలు, వ్యాపార సంఘాలు బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు. శాంతియుత బంద్‌కు పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకు సిబ్బంది, వ్యాపార వర్గాలు సహకరించాలని కోరుతూ సంబంధిత శాఖలకు వ్రాతపూర్వకంగా సమాచారం అందించినట్లు నాయకులు తెలిపారు. మండల ప్రజలు కూడా బంద్‌ను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు, అడ శ్రీరామ్, మెస్రం మానిక్ రావ్, కనక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందుర్ దీపక్, అర్క గోవింద్, సేడ్మకి వినోద్, మడావి ఆనంద్ రావ్, పుసం రాము తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం భూలక్ష్మి పథకం

నిజామాబాద్ ఆగస్టు17:( విజన్ ఆంధ్ర ) : తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలంటే మళ్లీ భూ పంపిణీ కార్యక్రమం జరగాల్సిందేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ నుంచి భూ లక్ష్మి అనే పథకాన్ని ప్రతిపాదిస్తున్నామని ఆమె చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి ఎకరం భూమి పంపిణీ చేస్తామన్నారు. బంజరాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం అనేది కేవలం నినాదం కాకూడదని దాని ద్వారా విప్లవాత్మక గుణాత్మక మార్పు రావాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ఈ మార్పు కోసం తెలంగాణలో మేధావులంతా ఆలోచించి తమతో కలిసి రావాలన్నారు. ఈ నెల 6న తాము నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని తాము చెప్పామని...ఇప్పుడు అదే జరుగుతోందన్నారు. 31 నెలలుగా సామాజిక న్యాయం గురించి మాట్లాడని ముఖ్యమంత్రి ఇప్పుడు సామాజిక న్యాయం రాగం ఎత్తుకున్నారన్నారు. కానీ ఆయన చెప్పేది సామాజిక న్యాయం, చేసేది ఆటవిక న్యాయం అన్నారు. ప్రభుత్వంలో, పార్టీలో బీసీలకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయం చేసే అవకాశం ఉన్న సరే చేయకుండా రాజకీయాల కోసం మాత్రమే ఆయన సామాజిక న్యాయం అంటున్నారని కవిత మండిపడ్డారు. ఎప్పుడో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను సైతం లాక్కుంటూ ముఖ్యమంత్రి కుటుంబం తెలంగాణ భూమాత చెరబట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు భూదొంగలంటూ కవిత విమర్శించారు.

భూలక్ష్మి ద్వారా కుటుంబానికి ఎకరం భూమి

తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని కవిత చెప్పారు. కేవలం నినాదాల ద్వారా ఆ కల తీరదని కవిత అన్నారు. సామాజిక న్యాయ తెలంగాణ కోసం తాము ఓ వైపు సభలు, ధర్నాలు, ఆందోళనల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని చెప్పారు. అదే విధంగా సామాజిక న్యాయ తెలంగాణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను కూడా ఒక్కొక్కటిగా చేపడతామన్నారు. సామాజిక న్యాయ తెలంగాణ అనేది మళ్లీ భూ పంపిణీ కార్యక్రమం చేపట్టినప్పుడే సాధ్యమవుతుందని కవిత అన్నారు. ప్రతి కుటుంబానికి భూమి కల్పించినప్పుడే వాళ్లంతా గౌరవంగా బతుకుతారన్నారు. పేదలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, ఆదివాసీలకు భూమి అంటే ఎమోషన్, పంచప్రాణాలని కవిత చెప్పారు. అందుకే తమ పార్టీ తరపున భూలక్ష్మి అనే పథకాన్ని ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఎకరం భూమి ఇస్తామని కవిత చెప్పారు. భూమి పంపిణీకి సంబంధించి పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆధీనంలో 60 లక్షల ఎకరాల భూమి ఉందన్నారు. నిజాం ఇచ్చిన భూములు, భూదాన్ భూములు కూడా లక్షల ఎకరాల్లో ఉన్నాయన్నారు. భూదాన్ భూములకు సంబంధించి లక్ష ఎకరాలు లెక్కలేకుండా పోయాయని వాటిని పేదలకు ఇచ్చి ఉంటే ఎంతో మేలు జరిగేదని కవిత చెప్పారు. ప్రతి కుటుంబానికి ఎకరం భూమి ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వానికి మనసు రావటం లేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఎకరం భూమి ఇస్తామన్నారు.

ముఖ్యమంత్రి కుటుంబం భూ దొంగలు

తెలంగాణ లో ముఖ్యమంత్రి కుటుంబవే భూదోపిడీకి పాల్పడుతుందని కవిత తీవ్రంగా విమర్శలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రాక్షస రాజ్యం (ఆర్ఆర్ఆర్) నడుస్తుందన్నారు. పేదలకు భూములు పంచాల్సిన ప్రభుత్వమే పరిశ్రమల పేరుతో వాళ్ల భూములు లాక్కుంటుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పేదల నుంచి 30 వేల ఎకరాలు గుంజుకున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ, నిజాం లాంటి వాళ్లు పేదలకు భూములు ఇచ్చారని వాటికి యాజమాన్య హక్కులు ఇస్తామని ఎన్నికల సందర్భంలో మాట ఇచ్చి ఇప్పుడు వాటిని లాక్కుంటూరారా అని మండిపడ్డారు. పేదల భూములు గుంజుకుంటామంటే ఊరుకునేది లేదని కవిత హెచ్చరించారు. ముఖ్యమంత్రి కుటుంబం, వారి ఏడుగురు సోదరుల గురించి దేశమంతా కథలు, కథలుగా చెప్పుకుంటారన్నారు. తెలంగాణ భూమాత చెరబట్టి ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ దోపిడీ చేస్తున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కుటుంబం భూ దొంగలు అని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అన్నట్లుగా ఒకరిని గెలిపిస్తే ఇంకొందరు అధికారం చెలాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ని గెలిపిస్తే వారి ఏడుగురు అన్నదమ్ములు, శ్రీధర్ బాబును గెలిపిస్తే వాళ్ల సోదరుడు, భట్టి ని గెలిపిస్తే వాళ్ల కుటుంబం, పొంగులేటిని గెలిపిస్తే వాళ్ల కొడుకు ప్రజలపై జులుం చేస్తున్నారన్నారు. దాదాపు 2 వందల మంది ముఠా ఇలా ప్రజలపై పడి ఇబ్బందులకు గురిచేస్తుందని కవిత అన్నారు. అటు 22 ఏ పేరుతో భూ దోపిడీకి ప్రభుత్వం రాచమార్గం ఏర్పాటు చేసుకుంటుందని కవిత విమర్శించారు. గతంలో ధరణి, ఇప్పుడు భూ భారతిని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. భూముల విషయంలో పేదలకు అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితిలో సహించేది లేదన్నారు.

చెప్పేది సామాజిక న్యాయం.. చేసేది ఆటవిక న్యాయం

ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేక వన్నె పులి అంటూ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చెప్పేది సామాజిక న్యాయం. కానీ చేసేది ఆటవిక న్యాయం అని కవిత అన్నారు. ఈ నెల 6 న తాము చేపట్టిన సామాజిక సంకల్ప సభ కారణంగానే ముఖ్యమంత్రి నోట సామాజిక న్యాయం అనే మాట అనివార్యంగా వచ్చిందని కవిత అన్నారు. సామాజిక అన్యాయం అనాల్సింది పోయి ముఖ్యమంత్రి సామాజిక న్యాయం అన్నాడని ఆయన మాటలను ప్రజలు నమ్మరని చెప్పారు. నిజంగా సామాజిక న్యాయంపై చిత్తశుద్ధి ఉంటే 16 మంది మంత్రివర్గంలో ముగ్గురే బీసీలు మంత్రులు ఎందుకుంటారని ఆమె ప్రశ్నించారు. గత రెండేళ్లలో 5 లక్షల 96 వేల కోట్ల బడ్జెట్ పెడితే బీసీల కోసం కేవలం 5 వేల 5 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని కవిత చెప్పారు. బీసీల సంఖ్య ఎంత మీరు చేసిన ఖర్చు ఎంత? ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. బీసీ మంత్రులు వాకిటి శ్రీహరి, కొండా సురేఖలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవమానించిన సంఘటనలను గుర్తు చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అటు ప్రభుత్వంలో, పార్టీ లో న్యాయం చేయగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ముఖ్యమంత్రి అన్యాయం చేస్తున్నాడని కవిత అన్నారు. అలాంటి వ్యక్తి సామాజిక న్యాయం గురించి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదన్నారు. కచ్చితంగా తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పాటు పడతామని అన్నారు.



## పందిల్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర హుస్నాబాద్ ఆగష్టు 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పందిల్ల గ్రామంలో గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ 376 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన విప్లవకారుడు తెలంగాణ గౌడ జాతి ముద్దుబిడ్డయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. సర్దార్ పాపన్నకు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పందిళ్ల గ్రామ ప్రజలు గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత విలేకరి పై దాడి చేసిన వారిని శిక్షించాలి :కొత్తూరి రవీందర్

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : చిట్యాల దళిత విలేకర్ ఆర్బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్,, సామాజిక ఉద్యమకారుడు ఎలుకటి రాజయ్య మాదిగ లు డిమాండ్ చేసారు... ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నటువంటి భాధితుడు పుల్ల రవితేజని కలిసి పరామర్శించడం జరిగింది..దళిత విలేకరి ని అతని ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం వల్ల స్పృహ తప్పిపోయి కింద పడగ చనిపోయినాడు అని అనుకుని అక్కడే నిశ్చేష్టురాలై ఉన్న రవితేజ భార్య పై కనీసం మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి నోరు మూసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు.. ఇంత నాగరికత అభివృద్ధి చెందుతున్న ఈ ప్రస్తుత రోజుల్లో కులం అహంకారం చూసుకుని ఒక మాదిగ పత్రిక విలేకరిపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ భూపాల్ పెల్లి ఎమ్మెల్యే తన అనుచరులైన ముక్కిరాల మధువంశీ మరియు మింగిని నటరాజ్ బొజ్జం వేణు మరియు మరో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తీవ్ర మైన దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేయాలి రిమాండ్ చేయాలనీ డిమాండ్



చేసారు...లేనియెడల కలిసి వచ్చిన అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు... భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు... కులం కోణంలో ఆలోచించి ఎమ్మెల్యే గారు ఏమైనా కేసు ని నీరు గార్చే ప్రయత్నం చేస్తే మాదిగల దెబ్బ ఏంటో రుచి చూపిస్తామని హెచ్చరించారు....ఈ కార్యక్రమం లో తెలంగాణ ఏమార్పిస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్,, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ,, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పైన సర్టిఫికెట్ కోర్స్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా కంప్యూటర్ లో బేసిక్స్ పైన సర్టిఫికెట్ కోర్స్ మూడవ బ్యాచ్ ప్రారంభిస్తున్న ట్లు కళాశాల ప్రిన్సిపల్, కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ కోర్సులో చేరుటకు ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ చదువుతున్న మరియు పూర్తి అయిన విద్యార్థులు, అలాగే హుస్నాబాద్ పట్టణమునకు చెందిన ఇతర ఆసక్తి గల విద్యార్థులు అప్లై చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో కల ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్ ను శిక్షణకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ శిక్షణకు గాను 400 రూపాయలు ఫీజుగా, కోర్సు కాల పరిమితి రెండు నెలలు. కోర్సులో భాగంగా స్టడీ మెటీరియల్ మరియు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్ అందజేస్తామని తెలియజేశారు. ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. అప్లికేషన్, ఇతర వివరాలకు కోర్సు కన్వీనర్ డాక్టర్ వడ్లాల చంద్రమౌళి సెల్ 8897402310 లో కానీ ప్రత్యక్షంగా కాలేజీకి వచ్చి కానీ సంప్రదించగలరని,దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది ఆగస్టు 25అని తెలిపారు.

## పారదర్శక రహిత పాలన, సామాజిక న్యాయమే లక్ష్యం

### - టిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి

గజ్వేల్, 18 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గజ్వేల్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమర్థవంతంగా అమలు చేయాలని కోరడం జరిగింది. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయం జరిగే విధంగా పార్టీ పదవుల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ సంస్థాగత నియామకాలు చేపట్టడం జరిగింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 7వ వార్డు అధ్యక్షులుగా కుంట నల్ల కుమార్, 8వ వార్డు అధ్యక్షులుగా మహంకాళి మధు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులుగా కూరాకుల శ్రీకాంత్ గారిని



నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టాల యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం తమ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ల నర్సింలు మాజీ ఎంపిటీసీ, శ్రీకాంత్, రాజు, మధు, నర్సింలు, స్వామి, కుమార్, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో డెంగ్యూ, విష జ్వరాలు

**పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్లు సూచన**

**పట్టణంలో ఎక్కడపడితే అక్కడ పెరిగిన గడ్డి పిచ్చి మొక్కలు**

**విపరీతమైన దోమలు పందుల సంచారం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలతో ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సూపరిడెంట్ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ లో విష జ్వరాలు వస్తున్నాయని ఇండ్లల్లో దోమలు ప్రబలకుండా చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచు కోవాలని ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఆసుపత్రులో జ్వరాలతో 36 మంది అడ్మిట్ అయ్యారని నలుగురికి డెంగ్యూ పాజిటివ్ వచ్చిందన్నారు. ప్రతిరోజు ఓపి పేషెంట్స్350 నుండి 400 వరకు వస్తున్నారని, జ్వరాలతో ప్రజలు భయపడకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని చిన్న జరాలకు కూడా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తే రక్త కణాలు పడిపోయే అవకాశం ఉందన్నారు. అన్ని రకాల జరాలకు హాస్పిటల్లో మందులు ఉన్నాయని, టెస్టులు కూడా చేస్తున్నామన్నారు. భయపడవలసిన అవసరం లేదని తెలిపారు.

## పాలిటెక్నిక్ విద్యను యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావద్దు

**- పాలిటెక్నిక్ విద్యపై '97' జీవోను వెనక్కి తీసుకోవాలి**

**- పేద విద్యార్థులపై ఫీజుల భారం పడే నిర్ణయాలను నిలిపివేయాలి**

**- జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందించిన ఆకాష్ నాయక్**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 18: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి--యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న జీఓఎంఎస్ నెం.97 నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....పాలిటెక్నిక్ కళాశాలలను పీపీపీ విధానంలో నడిచే యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్తే పేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులపై భవిష్యత్‌లో అధిక ఫీజుల భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ స్వతంత్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అనిశ్చితి



లేకుండా చూడాలని కోరారు. జీఓఎంఎస్ నెం.97ను ఉపసంహరించుకోవడంతో పాటు, పాలిటెక్నిక్ విద్య స్వతంత్రతను కాపాడాలని, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ చేసి ఆధునిక ల్యాబ్‌లు, పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో చర్చించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.




## మున్సిపల్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

మందమర్రి, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి కే.రాజలింగు,గౌరవ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి కమిటీ వివరించారు. అధ్యక్షునిగా మహేందర్,కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా కుమార్,ఉపాధ్యక్షులుగా కుమార్,శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా రవి,సుధాకర్ ఎన్నికయ్యారు.

## విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు

సదాశివపేట : విజన్ ఆంధ్ర: సదాశివపేట నెంబర్ 1.సొసైటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద జరగనున్న శ్రీశ్రీశ్రీ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కారానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరానికి సదాశివపేట మరియు చుట్టుప్రక్కల గ్రామాల గౌడ సంఘానికి చెందిన నాయకులు వెళ్లడం జరుగుతుందని, పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేయడం పట్ల గౌడ సంఘానికి అతి పెద్ద పండగ లాంటిది అన్నారు. బహుజన రాజాది కారానికై పోరాటం చేసిన యోధుడు, భూస్వాముల ఆగడాలను ఎదిరించిన వీరుడు, మొగల్ ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడని, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషిచేసిన కృషివలుడని అన్నారు.

ఈ కార్యక్రమంలో సదాశివపేట నెంబర్ వన్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ద నరసింహులు గౌడ్, సభ్యులు శంకరపల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దికుంట మల్లేశం గౌడ్, కొవ్వూరి భూపాల్ గౌడ్, నల్ల కాశి గౌడ్, అనంతసాగర్ సొసైటీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, సభ్యులు భూపాల్ గౌడ్, లచ్చ గౌడ్, శంకరయ్య గౌడ్, కృష్ణ గౌడ్, రాజమౌళి గౌడ్, కంబాలపల్లి సొసైటీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సభ్యులు ప్రభు గౌడ్ విగ్రహావిష్కరానికి భారీ సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు తరలి వెళ్లారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, సామాజిక సమానత్వం కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడు అని అన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి, అప్పటి సామాజిక ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజలలో ధైర్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు.

సర్వాయి పాపన్న గౌడ్ గారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రవి పటేల్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్ కలలు కన్న సమాజంలో కుల, ఆర్థిక, సామాజిక వివక్షలకు తావులేకుండా ప్రతి



పేదవాడికి విద్య, వైద్యం, ఉపాధి, గౌరవప్రదమైన జీవితం అందేలా పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నాటి ఆధిపత్యాలకు వ్యతిరేకంగా సాగితే.. నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతోంది. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ బహుజనుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం" అని రవి పటేల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# నత్తల నివారణపై రైతులకు అవగాహన...

బెల్లంపల్లి ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : నెన్నెల మండలం నందులపల్లి గ్రామంలో పంటల్లో నత్తల ఉధృతి నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత మూడేళు ్లగా గ్రామంలో నత్తల సమస్య కొనసాగుతున్న నేపథ్యంలో కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్త డా. ఎన్. మహేష్ నత్తల సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. పొలాల చుట్టూ రంపపు పొట్టు, వేరుశనగ పొట్టు వంటి గరుకు పదార్థాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కల్లు లేదా బీర్‌ను బైట్‌గా ఉపయోగించి నత్తలను సేకరించి నాశనం చేయవచ్చన్నారు. తడి గోనె సంచులను పొలంలో ఏర్పాటు చేసి, వాటి కింద చేరిన నత్తలను సేకరించి 10 లీటర్ల నీటికి 4 కిలోల ఉప్పు కలిపిన ద్రావణంలో వేసి నాశనం చేయాలని తెలిపారు. అవసరమైన చోట్ల కాపర్ సల్ఫేట్ 2 గ్రాములు, ఫెర్రస్ సల్ఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపిన ద్రావణాలను ఉపయోగించవచ్చన్నారు. నత్తల ఉధృతి అధికంగా ఉంటే మెటాల్డిహైడ్ 4 కిలోలు ఎకరాకు ఉపయోగించవచ్చని, అయితే పిల్లలు, పశువులకు ప్రమాదకరమైనందున జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, నెన్నెల వ్యవసాయ అధికారి సృజన, గ్రామ సర్పంచ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు దుర్మార్గం, తెలంగాణ సమాజం సహించదు.

**విగ్రహాన్ని తొలగిస్తే ఉద్యమాన్ని ఆపలేరు, ప్రతి గ్రామం, ప్రతి కూడలిలో పెద్ది విగ్రహాలు ఏర్పాటు చేస్తాం.జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో బాధ్యత వహించాలి. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..**

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 18 (విజన్ని ఆంధ్ర ) నిన్న రాత్రి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ. పెద్ది సుదర్శన్ రెడ్డి చరిత్ర లేని వ్యక్తి కాదని, తెలంగాణ కోసం, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఓడినా, గెలిచినా తన ప్రాంతం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నర్సంపేటకు మెడికల్ కాలేజీ తీసుకురావడంతో పాటు, కృష్ణా,గోదావరి బేసిన్‌లను అనుసంధానం చేసి పాకాల చెరువుకు గోదావరి జలాలను తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు.రామప్ప నుంచి పాకాలకు నీటిని తీసుకురావడానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి,



మెప్పించి, పోరాడి సాధించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి దేనని, దాని ఫలితంగా నేడు రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు క్రియాశీలకమైన, నిర్మాణాత్మకమైన పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాయకుడని గుర్తు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో కూడా తెలంగాణ కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి గారితో నిత్యం చర్చలు జరిగేవని, తెలంగాణ రాష్ట్రం సాధించాలనే తపన ఆయనలో ఉండేదని తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా మరణించిన విషాదం నుంచి తెలంగాణ సమాజం ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు, వ్యక్తిగతంగా కోపాలు ఉండొచ్చు. కానీ ఒక వ్యక్తి మరణించిన తర్వాత ఆ విభేదాలను మర్చిపోయి గౌరవించడం మన సంస్కృతి, మన సంప్రదాయం. అలాంటి నాయకుడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించడం అత్యంత దారుణం అని అన్నారు.విగ్రహాన్ని తొలగించడం ద్వారా ప్రజల మనసుల్లో ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి గారి స్థానం తొలగిపోదని ఆయన అన్నారు. విగ్రహం ఏర్పాటు చేశారు.దానికి ఒక దండ వేసి నివాళులు అర్పించండి. కానీ విగ్రహాన్ని తొలగించి, ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఎందుకు అని ప్రశ్నించారు.

విగ్రహం తొలగింపు పేరుతో భారీగా పోలీసులను మోహరించడం, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అవసరమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అణచివేత ధోరణులు సరికాదన్నారు.మేము ఇంతటితో ఆగేది లేదు. మా నాయకులు ఇప్పటికే చెప్పినట్లుగా పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహాలను ప్రతి గ్రామంలో, ప్రతి కూడలిలో ఏర్పాటు చేస్తాం. ప్రజల అభిమానాన్ని, గౌరవాన్ని ఎవరూ అడ్డుకోలేరు అని స్పష్టం చేశారు.విగ్రహాలకు అనుమతులు లేవంటూ ప్రభుత్వం చెబుతున్న వాదనలను కూడా తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తమ అభిమాన నాయకుల విగ్రహాలను గౌరవంతో ఏర్పాటు చేసుకున్నారని, ప్రతి విగ్రహానికి ఇదే తరహాలో అనుమతుల ఉన్నాయా అని ప్రశ్నించారు.పర్మిషన్లు లేవనే కుంటి సాకులతో ప్రజల మనోభావాలను దెబ్బతీయొద్దు. ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అది శాంతిభద్రతల సమస్యగా మారే అవకాశం ఉంది. పరిస్థితులు చేయిదాటకుండా జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు.

# ముధోల్‌లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై బీఆర్ఎస్ ధర్నా

ముధోల్, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా :ముధోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకురాలు డా. పడకంటి రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సిన కుటుంబాలు పెండింగ్ చెల్లింపులతో ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెల్లింపులకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు చెల్లింపులపై నిలుపుదల కొనసాగుతున్న విషయం తెలిసిందే. పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని డా. పడకంటి రమాదేవి తెలిపారు.

## సామాజిక సమతకు సర్వాయి పాపన్న పోరాటం ఆదర్శం

?చిన్నంబావి, ఆగస్టు 18: (విజన్ ఆంధ్ర): వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. బహుజన రాజ్యాధికారం, సామాజిక సమత కోసం నిరంకుశ పాలనపై పోరాడిన ధీరుడు పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పలు పార్టీల ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

గజ్వేల్, 18 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బహుజన వీరుడు, విప్లవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, బహుజనుల హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజల రక్షణకు ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో ప్రజారంజక పాలన అందిస్తోందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో నక్క రేగొండ గౌడ్, సంగీతం అశోక్ గౌడ్, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, ఆర్యవైశ్య సభ్యులు నంగునూరు సత్యనారాయణ గుప్తా, రాయపోల్ రమేష్ గౌడ్, బాగమొల్ల మల్లేశం, బదే సత్యనారాయణ, ర్యాకము నరసింహులు, ముత్యాలు, బదే రవి, బైరం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సమానత్వం కోసం పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం

**- కోల రమేష్ గౌడ్**

**-నంగునూరు పిఏసీఎస్ చైర్మన్**

నంగునూర్ మండలం ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నంగునూర్ పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కల్పించేందుకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక అసమానతలను రూపుమాపి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం బహుజన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని రమేష్ గౌడ్ అన్నారు. వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా సబ్బండ వర్గాలకు



రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించిందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్వరాష్ట్రంలో ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ కోల శ్రీదర్ గౌడ్ నాయకులు తిరుపతి,కోల మహేందర్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉల్లి మల్లయ్య కార్యకర్తలు, బహుజన సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించారు.

# రోడ్లపైనే వాహనాల పార్కింగ్

- ఆమనగల్లులో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్య
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక స్థలాలు
- ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

కడ్తల్ ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : ఆమనగల్లు పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటయ్యాక వ్యాపార, వాణిజ్యపరంగా రోజు రోజుకు దినదినాభివృద్ధి చెందుతుంది. దీంతో నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న ఆమనగల్లుకు ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన ఎంతో మంది నిత్యం వివిధ పనుల నిమిత్తం పట్టణానికి రోజూ రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీంతో ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన రహదారులు నిత్యం రద్దీగా మారుతున్నాయి. ఇదిలా ఉంటే ఆయా వాణిజ్య సముదాయాల వద్ద వాహనాల పార్కింగ్ కు ప్రత్యేకంగా స్థలాలు కరువు అవ్వడంతో వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా దుకాణాల ఎదుట రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-తరుచూ ఇబ్బందులు

నిత్యం వందల సంఖ్యలో వాహనాలు జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుండగా వివిధ పనుల నిమిత్తం ఆమనగల్లుకు వచ్చే వారితో పట్టణంలో నిత్యం రద్దీ వాతావరణం ఉంటుంది. పట్టణంలో పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తినప్పుడల్లా పోలీసు అధికారులు హడావుడి



చేయడం సర్వసాధారణమైపోయింది. పట్టణంలోని ఆయా వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కాలినడకన వెళ్లే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రధానంగా పట్టణంలోని ఆయా షాపుల ముందు వాహనాలను వాహనదారులు ఇష్టారాజ్యంగా నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దీంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను రోడ్లపై నిలిపే క్రమంలో పోలీసులు ఆన్లైన్ ద్వారా చాలానాలు విధిస్తుండడంతో వాహనదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. కాగా ఇప్పటికైనా పట్టణ పరిధిలోని ఆయా ప్రధాన వ్యాపార, వాణిజ్య సముదాయాల వద్ద వాహనాలకు అవసరమైన పార్కింగ్ స్థలాలను కేటాయించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

-ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తాం

ఆమనగల్లు పట్టణానికి వివిధ పనుల నిమిత్తం చుట్టు పక్కల నుంచి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అందుకు అనుగుణంగానే వాహనాల రద్దీ సైతం పెరుగుతుంది. దీంతో పట్టణంలో కొంత మేర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ప్రత్యేకంగా పట్టణంలోని ఆయా రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారులు, పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులకు సహకరించాలి. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం.

## పంటలను పరిశీలిస్తూ చీడపీడలను నియంత్రించాలి



### - సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

బెల్లంపల్లి ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : పంటలను సాగు ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలను నియంత్రించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ నిర్వహించారు. పత్తి, వరి పంటల్లో చీడపీడల ఉధృతిని గమనించి ఆర్థిక నష్టం స్థాయి (ఈటీఎల్) దాటినప్పుడు మాత్రమే సిఫారసు చేసిన పురుగుమందులను వినియోగించాలని తెలిపారు. పత్తిలో లింగకర్షక బుట్టలు, స్టిక్కీ ట్రాప్స్, పక్షి కూర్చునే కొమ్మలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వరిలో అవసరమైన చోట లైట్ ట్రాప్స్ ఏర్పాటు చేసి సహజ శత్రు కీటకాలను సంరక్షించాలన్నారు. అధికంగా పురుగుమందులు వాడితే సాగు ఖర్చులు పెరగడంతోపాటు మిత్ర కీటకాలు నశించడం, పురుగుల్లో మందుల నిరోధకత పెరగడం, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతాయని అధికారులు తెలిపారు. సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటిస్తూ, పురుగుమందులను సూచించిన మోతాదులోనే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో కాసిపేట మండల వ్యవసాయ అధికారి సీహెచ్. ప్రభాకర్, బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రేమ్‌కుమార్, ఆత్మ డైరెక్టర్ మేడి సమ్మయ్య, ఏఈఓ సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

గోపాల్ పేట్ ఆగస్టు 18:( విజన్ ఆంధ్ర) : 17వ శతాబ్దంలో మొగల్, కుతుబ్షాహీ పాలకుల దోపిడీని ఎదిరించి, గోల్కొండ కోటను సైతం గడగడలాడించిన వీరుడు పాపన్న. "రైతు రాజ్యం" కావాలని కలలు కన్నారు. ప్రజల నుండి పన్నులు తీసుకోకుండా, దోపిడీదారుల దగ్గర నుండే తీసుకొని ప్రజలకు పంచారు. అందుకే ఆయనను "తెలంగాణ రాబిన్ హుడ్" అంటారు. కుల, మతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోయారు. ఆయన త్యాగం, ధైర్యం మనకు ఎప్పటికీ స్ఫూర్తి. ఆ మహావీరుడి ఆశయాలను ముందుకు తీసుకెళదాం గోపాల్పేట మండల గౌడ కులస్తులు అందరు పాల్గొన్నారు. గుండ్రాతి రాజేష్ గౌడ్ పలుస పెద్దబాబు గౌడ్ దుర్గం ప్రభాకర్ గౌడ్ గుండ్రాతి పార్థసారధి గౌడ్ పలుస బాలరాజ్ గౌడ్ ఏదుట్ల శివగొని నగేష్ గౌడ్ గుండ్రాతి ప్రసాద్ గౌడ్ వేముల రామన్ గౌడ్ , వేముల లక్ష్మణ్ గౌడ్ అదేవిధంగా బీసీ బహుజన బిడ్డలందరూ కూడా పాల్గొన్నారు

## పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి:

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్: పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి మండల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం, పాఠశాలల పరిశుభ్రత, వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

విద్యార్థుల యూనిఫాంలు: జిల్లాలో విద్యార్థుల యూనిఫాంల కోసం 2,42,799 మీటర్ల వస్త్రం అందగా, అందులో 2,07,656.78 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇంకా 35,142.22 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

PRASHAST కార్యక్రమం: జిల్లాలో మొత్తం 9,033 మంది ఉపాధ్యాయులు ఉండగా, ఇప్పటివరకు 4,443 మంది PRASHAST (Pre-Assessment Holistic Screening Tool) కార్యక్రమాన్ని వీక్షించినట్లు తెలిపారు. ఇంకా 4,590 మంది ఉపాధ్యాయులు వీక్షించాల్సి ఉన్నందున, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎస్‌హెచ్‌వీఆర్ రేటింగ్: స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ కింద జిల్లాలోని 1,194 పాఠశాలల్లో 589 పాఠశాలలు నమోదు కాగా, 388 పాఠశాలల్లో మూల్యాంకనం పూర్తయినట్లు వెల్లడించారు. మిగిలిన పాఠశాలల్లో ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

పాఠశాలల పరిశుభ్రత: జిల్లాలో 809 పాఠశాలల్లో పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించగా, 412 పాఠశాలల్లో శుభ్రత పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లోనూ పరిశుభ్రత చర్యలను వేగవంతం చేసి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. FRS నమోదు: జిల్లాలోని 65,777 మంది విద్యార్థుల్లో 65,193 మంది ఫేస్‌లో నమోదు అయినట్లు తెలిపారు. ఇంకా 584 మంది విద్యార్థుల నమోదు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మిగిలిన విద్యార్థుల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

ఎకో క్లబ్‌లు: జిల్లాలోని 1,194 పాఠశాలలకు సంబంధించి ఎకో క్లబ్‌ల వివరాలను సమీక్షించారు. 924 పాఠశాలల్లో ప్రక్రియ పూర్తికాగా, 270 పాఠశాలల్లో వివరాల అప్‌లోడ్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు.

## ఎల్-నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుపై రైతులకు శిక్షణ

షాబాద్,ఆగస్టు 18(విజన్ ఆంధ్ర) : ఎల్–నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి, స్వల్పకాలిక పంటలను సాగు చేస్తూ సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను పాటించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి సూచించారు. షాబాద్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్.పి.ఎల్ ఆధారిత రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో కందులు, పెసర, మినుములు, ఇతర కూరగాయల వంటి స్వల్పకాలిక, ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ.. నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను సూచించిన మోతాదులో పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడటంతో



పాటు ఎరువుల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (డి ఏ ఓ) సుజాత, జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్, సుధీర్, చేవెళ్ల ఏడీఏ సురేష్ బాబు, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శేఖర్ రెడ్డి, ఏఈ విజయ్ చంద్ర, సర్పంచులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, నవనీత స్వామి, సందీప్, శాంతమ్మ యాదయ్యతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా

### ఆగస్టు 19న విద్యుత్ సౌధ వద్ద భారీ ధర్నా..

భైంసా, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 19న హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నారు. విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు ఉద్యోగ సంఘాలు పలుమార్లు తమ సమస్యలను తెలియజేసినా ఇప్పటివరకు తగిన స్పందన లేకపోవడంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని, యాదాద్రి ఉష్ణ విద్యుత్ కేంద్రంలోని బూడిద నిర్వహణ విభాగం, బొగ్గు నిర్వహణ విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు సాధారణ భవిష్య నిధి సదుపాయం కల్పించాలని, ఉద్యోగుల భవిష్య నిధి పరిమితిని ఎత్తివేయాలని, క్రమబద్ధమైన పదోన్నతులు కల్పించాలని, అన్ని కేడర్లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతున్నారు.

యాదాద్రి ఉష్ణ విద్యుత్ కేంద్రంలోని బూడిద నిర్వహణ, బొగ్గు నిర్వహణ



విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ గత 45 రోజులుగా తెలంగాణ విద్యుత్ రంగంలోని ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిజన్లు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ రంగంలోని కీలక విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రతతో పాటు విద్యుత్ రంగ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత 45 రోజులుగా ఉద్యోగులు శాంతియుతంగా నిరసనలు నిర్వహిస్తున్నప్పటికీ యాజమాన్యం ఉద్యోగ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించకపోవడం పట్ల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

నిర్మల్ జిల్లా నుంచి 500 మందికి పైగా..

ఆగస్టు 19న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాకు నిర్మల్ జిల్లా నుంచి సుమారు 500 మందికి పైగా ఉద్యోగులు, నాయకులు తరలివెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థలకు చెందిన గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్ల ప్రతినిధులు, వేలాది మంది ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొననున్నారు.

"గత 45 రోజులుగా వర్షం, ఎండను లెక్కచేయకుండా ఉద్యోగులు శాంతియుతంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చర్చలకు పిలుస్తుందని ఆశించాం. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్చలకు పిలుపు రాలేదు. అందువల్ల ఆగస్టు 19న విద్యుత్ సౌధ వద్ద నిర్వహించే భారీ ధర్నా ద్వారా మా డిమాండ్లను మరింత బలంగా తెలియజేస్తాం" అని 1104 కార్మిక సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు తెలిపారు.

"యాదాద్రి ఉష్ణ విద్యుత్ కేంద్రంలోని బూడిద నిర్వహణ, బొగ్గు నిర్వహణ విభాగాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విద్యుత్ ఉద్యోగులందరూ ఐక్యంగా నిలబడాలి. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను పరిరక్షించడం, ఉద్యోగ భద్రతను కాపాడడం మా ప్రధాన లక్ష్యం. యాజమాన్యం వెంటనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలి" అని శ్రీనివాస్ రాజు స్పష్టం చేశారు.

## గోపాల్ పేట మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని నిరసన

గోపాల్ పేట్ ఆగస్టు 18:( విజన్ ఆంధ్ర ) :ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని అందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కూడా రద్దు చేరడానికి ప్రయత్నిస్తుందని,అలాగే ఇప్పటివరకు వారు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా కేసీఆర్ హాయంలో ప్రారంభించిన, మంచి పథకాలను ఎత్తివేయాలని అందులో భాగంగా కెసిఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు పథకలను సక్రమంగా అమలు చేయకపోవడం అందులో భాగంగా జరుగుతుందని. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన 2500, అలాగే స్కూటీలు, 500 కే గ్యాస్ సిలిండర్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అని చెప్పడం, వంటివి అమలు చేయకుండా, ఉన్న కళ్యాణ లక్ష్మిని ఊడగొట్టడం ఎంతవరకు సమంజసం అని, అలాగే మునుముందు ఇలాంటి ప్రజావ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటే బి ఆర్ ఎస్ పార్టీ నుంచి భారీ నిరసన కార్యక్రమాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు స్వప్న,శేషిరెడ్డి,శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్లు కేశవులు శివాజీ రాజేష్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, అలాగే అన్ని గ్రామాల అధ్యక్షులు అన్ని గ్రామాల బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై అధికారుల పర్యవేక్షణ ఉందా ?వాటి పై చర్యలు తీసుకుంటారా?

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర ) అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్న అక్రమ వెంచర్లపై కఠిన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. సంబంధిత మున్సిపల్ అధికారులు స్థలాలను తనిఖీ చేసి, లేఅవుట్‌కు అనుమతి ఉందా? నిబంధనల ప్రకారం రోడ్లు, డ్రైనేజీ, పార్కు స్థలం, ఇతర మౌలిక సదుపాయాలు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించాల్సి ఉంది . అనుమతి లేకుండా భూమిని ప్లాట్లుగా విభజించడం చట్టవిరుద్ధమైన లేఅవుట్‌గా పరిగణించబడుతుది. అక్రమ లేఅవుట్లు గుర్తించిన వెంటనే వెంచర్ పనులను నిలిపివేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్లు/హద్దురాళ్లను తొలగించడం, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం, అవసరమైతే సంబంధిత యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. భూపాలపల్లి జిల్లాలో అక్రమ లేఅవుట్లు, అనుమతి లేని నిర్మాణాలపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ వ్యవస్థ కూడా ఉంది.గతంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేని వెంచర్లపై ఫిర్యాదులు వచ్చినట్లు, కొన్ని ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు కథనాలు వెలువడ్డాయి. అప్పట్లో అధికారులు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అక్రమ వెంచర్లు... పట్టించుకోని మున్సిపల్ అధికారులు



సొంత ప్లాట్లలో ఇంటి పర్మిషన్? కోసం వెళ్లిన సామాన్యుల నుంచి సవాలక్ష నిబంధనలు.

అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. లేఅవుట్ అనుమతి పత్రాలు, సంబంధిత అధికారుల ఆమోదం, భూమి వినియోగ మార్పు, లేఅవుట్ నంబర్ తదితర వివరాలను పరిశీలించిన తర్వాతే ప్లాట్ కొనుగోలు చేయాలి. అనుమతి లేని లేఅవుట్ల వల్ల భవిష్యత్‌లో నిర్మాణ అనుమతులు, మౌలిక వసతులు, రిజిస్ట్రేషన్ తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. నోటీసులు, హెచ్చరికలకే పరిమితం కాకుండా అక్రమ వెంచర్లను పూర్తిగా గుర్తించి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పథకాలను నిర్వీర్యం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం

**- బిఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరిక**

గజ్వేల్, 18 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేదింటి ఆడబిడ్డల పెళ్లిల కోసం కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చరిత్రలోనే ఇచ్చి పోయే విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ కు లక్ష 116 రూపాయలు ఆర్థిక సహాయం గత ప్రభుత్వంలో అందజేయడం జరిగింది. నేడు అబద్దాల పునాదుల మీద రాజ్యమేలుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేస్తూ రద్దు చేయాలని కుట్రలు పందుతుందని దానికి నిరసనగా ఈ రోజు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి ఆర్డిఓ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి గజ్వేల్ ఆర్డిఓ కి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వంటేరు ప్రతాప్ రెడ్డి వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ పేదింటి ఆడబిడ్డలో ఆత్మ గౌరవానికి హార్దిక భరోసాకు ప్రతీక నిలిచిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేస్తే లక్షలాది ఆడబిడ్డలతో కలిసి కాంగ్రెస్ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని



హెచ్చరించారు. గతంలో కేసీఆర్ పేదింటి ఆడబిడ్డకు అండగా నిలబడి దాదాపు 13 లక్షల మంది ఆడబిడ్డలకు 13 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ మేనమామ మాదిరి అందించారన్నారు. కోవిడ్ లాంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోనూ పేదింటి బిడ్డల పెళ్లిలకు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కానీ నేడు అబద్దాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందని ఉద్దేశంతో, పెళ్లి చేసుకుని ఆడబిడ్డలు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం గురించి ప్రశ్నిస్తున్న సందర్భంగా సమాధానం చెప్పలేక రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను తీసివేయాలని ప్రైవేట్ వ్యక్తులచే కేసులు వేపించి స్టే తీసుకురావడం చాలా దారుణమని. ఆడబిడ్డల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వచ్చిన స్టేకు కౌంటర్ ఫైల్ అఫిడవిట్ ప్రభుత్వం తరఫున దాఖలు చేయకపోవడం లోనే రేవంత్ రెడ్డి కుట్రలు బయటపడుతున్నాయని అన్నారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలను రద్దు చేయాలని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలను మోసం చేస్తుందని మండిపడ్డారు మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్తున్నా రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వెంటనే క్యాబినెట్ సమావేశం నిర్వహించి జీవో జారీ చేసి రెండు పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు రాస్తారోకోలు ధర్నాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించి ప్రజలకు పథకాలు అందే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తానే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# జీడిగడ్డ తండా రోడ్డుకు మోక్షం ఎప్పుడో ?

**- మంజూరై.. కంకర పరిచి అర్ధాంతరంగా నిలిచిన పనులు**

**- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రహదారి పూర్తవుతుందని తండావాసుల ఆశలు**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 18: షాద్‌నగర్ నియోజకవర్గంలోని వెల్ జర్ల గ్రామపంచాయతీ పరిధిలోని జీడిగడ్డ తండా రహదారి సమస్య ఏళ్లుగా వెంటాడుతోంది. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై, కాంట్రాక్టర్ కంకర పరిచినా పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో తండావాసుల ఇబ్బందులు తీరడం లేదు. ప్రస్తుతం రహదారి గుంతలు, బురదతో అధ్వానంగా మారడంతో రాకపోకలు నరకప్రాయంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంజూరైనా.. పనులు మాత్రం అర్ధాంతరం**

తమ తండాకు బీటీ రోడ్డు మంజూరైనప్పుడు సమస్యకు పరిష్కారం లభించిందని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది. కాంట్రాక్టర్ కంకర పరిచిన అనంతరం పనులను కొనసాగించకుండా వదిలేయడంతో రహదారి పూర్తికాలేదు. వర్షం పడిన ప్రతిసారీ పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు. తండావాసులు,



స్థానిక ప్రజాప్రతినిధులు అప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నా.. కొద్ది రోజులకే మళ్లీ అదే దుస్థితి నెలకొంటోందని వాపోతున్నారు.తండాలో రైతులు, విద్యార్థులు అధికంగా ఉన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌యార్డుకు తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి అధ్వానంగా ఉండటంతో రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని చెబుతున్నారు.

**అత్యవసర వేళల్లో మరింత అవస్థలు**

అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు తండాకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు అంటున్నారు. రహదారి పరిస్థితి కారణంగా వైద్య సేవలు ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే చొరవపై కోటి ఆశలు**

ప్రస్తుతం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకుని అర్ధాంతరంగా నిలిచిపోయిన రహదారి పనులను పూర్తి చేయించాలని తండావాసులు కోరుతున్నారు. రోడ్డు మంజూరైనప్పటికీ పనులు పూర్తికాకపోవడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాలయాపన చేయకుండా, కంకర పరిచిన రహదారిని పూర్తిస్థాయి బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.రోడ్డు మంజూరైంది.. కంకర కూడా పరిచారు.. మరి పనులు ఎందుకు పూర్తి చేయడం లేదు? అని తండావాసులు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తమ చిరకాల రహదారి సమస్యకు మోక్షం లభిస్తుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

విజన్ ఆంధ్ర ఆగస్టు 18 : మాగనూరు మండలం పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మండల గౌడ సంఘం నాయకులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జాతీయ రహదారి సర్కిల్లో సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దొరల గడీలను బద్దలు కొట్టి, పెత్తందారుల ఆధిపత్యాన్ని ఎదిరించిన గొప్ప పోరాట యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. సంఘటిత శక్తితో గోల్కొండ కోటను జయించి, కుల వృత్తుల వారిని ఏకం చేసిన మహనీయుడని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రాఘవేంద్ర గౌడ్ అశోక్ గౌడ్ వేణు గౌడ్ అశోక్ గౌడ్ వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళాకు విశేష స్పందన - వేల్పుల విజేత, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి నిజామాబాద్

నిజామాబాద్ ఆగస్టు18:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో మంగళవారం ఈరోజు స్థానిక జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, శివాజీ నగర్ నందు జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఇట్టి జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి నిజామాబాద్ లోని స్థానిక ప్రూడెన్స్ హాస్పిటల్, అపోలో ఫార్మసీ, మహీంద్రా షోరూం లలో గల స్థానిక ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ప్రూడెన్స్ హాస్పిటల్లో నర్సులు, రిసెప్షనిస్ట్ ఖాళీలకు, అపోలో ఫార్మసీ నందు ఫార్మసిస్ట్, అసిస్టెంట్ ఫార్మసిస్ట్స్, అప్రెంటిస్ ఖాళీలకు, మహేంద్ర షో రూమ్ లో మేనేజర్లు, మెకానిక్ లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలకు ఇంటర్వ్యూ నిర్వహించబడ్డాయి.

ఈ మినీ జాబ్ మేళాలో 168 మంది నిరుద్యోగులు పాల్గొనగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 52 మందిని వివిధ ఖాళీలకు ఎంచుకున్నారు.వారికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత చేతుల మీదు గా అందచేశారు... వారికి జీతం 13,500 నుండి 18,000 వరకు ఇవ్వబడుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారిణి శ్రీమతి వేల్పుల విజేత మాట్లాడుతూ స్థానిక ఖాళీలు వెతికి నిరుద్యోగ యువత కోసం స్థానిక జాబ్ మేళా ఏర్పాటు చేయబడిందని, దానిని సద్వినియోగం చేసుకున్న యువకులకు, నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలియచేశారు..ఇకపై ప్రతినెల స్థానిక ఖాళీలతో జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు..గతంలో నిర్వహించిన విదేశీ మెగా జాబ్ మేళా నందు (4620) మంది నిరుద్యోగులు టామ్ కామ్ లో నమోదు కబడ్డారని, వారిలో మొదటి దశలో (120) మంది జర్మనీ దేశం లో ఉద్యోగాలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు.. ట్టి జాబ్ మేళా నందు హెచ్ఆర్ లు కిరీటి, మారుతి,జపానియా, కార్యాలయ సిబ్బంది స్వాతి, అనిత్,సందీప్, సత్యనారాయణ,రవీందర్ పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ..

చేవెళ్ల, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అభిమానంతో సేవా కార్యక్రమం చేపట్టినట్లు వార్డు అంబేద్కర్ సంఘం యువకుడు హనోక్ ఆనంద్ తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డు మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మధుసూదన్ గుప్తా పుట్టినరోజున హనోక్‌ఆనంద్ అభిమానంతో తన మిత్రులతో కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను అందజేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ... తమ పుట్టినరోజు సందర్భంగా గ్రామ యువకులు సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను



యువత మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ తల్లపల్లి నర్సిములు, మాజీ ఉప సర్పంచ్ మాల వెంకటయ్య, మాజీ బాబు జగ్జీవన్ రామ్ అధ్యక్షులు దప్పు రాజు, గ్రామస్తులు దొడ్డి మల్లేష్, అంజయ్య, సత్తయ్య, పోతురాజు నవీన్, మాచన్ పల్లి యాదయ్య, పవన్, ప్రకాష్, ప్రవీణ్, సతీష్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

చౌటకూర్, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : పుల్కల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంతరావు కులకర్ణి, గ్రామ సర్పంచ్ లావణ్య-కృష్ణారెడ్డిల సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం 9 గంటల నుంచే పుల్కల్ మండల ప్రజలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. శంకర నేత్రాలయ వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్ గౌడ్ బృందం సుమారు 300 మందికి కంటిచూపు, కంటి ఒత్తిడి, కంటిశుక్లం (క్యాటరాక్ట్) పరీక్షలు నిర్వహించారు. అందులో అవసరమైన 200 మందికి ఉచితంగా మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. తీవ్రమైన కంటి సమస్యలతో బాధపడుతున్న 20 మందిని తదుపరి చికిత్స, ఆపరేషన్ల నిమిత్తం బోధన్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య-కృష్ణారెడ్డి, అనంతరావు కులకర్ణి మాట్లాడుతూ.. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏటా కంటి పరీక్షలు



చేయించుకోవాలని సూచించారు. శిబిరాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, వాలంటీర్లకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, కార్యదర్శులు మల్లేశం, రాములు, కోశాధికారి సంతోష్, ప్రోగ్రాం చైర్మన్ రామప్ప, ప్రోగ్రాం వైస్ చైర్మన్ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అరాచకం.. నర్సంపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు

వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు18(విజన్ ఆంధ్ర): నర్సంపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అధికారులు తొలగించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న విగ్రహాన్ని అర్ధరాత్రి భారీ బందోబస్తు మధ్య పోలీసులు తొలగించారు. పరిసర ప్రాంతాల్లోకి ఎవరని అనుమతించడం లేదు. చివరికి పోలీసులకు కూడా సెల్‌ఫోన్ అనుమతివ్వకుండా కట్టడి చేశారు. నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ కీలక నాయకులను అరెస్ట్ చేశారు. నర్సంపేటకు అదనపు బలగాలను తరలిస్తున్నారు.కాగా, గతంలోనూ ప్రైవేట్ భూమిలో విగ్రహం ఏర్పాటు చేసినా కూడా అధికారులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోప్రైవేట్ భూమిలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే మీకేంటని బీఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. లీగల్‌గా వెళ్తామంటూ పోలీసులను హెచ్చరించడంతో పోలీసులు వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే.

# గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ

**-రికార్డుల నిర్వహణలో లోపాలు, నిధుల దుర్వినియోగం గుర్తింపు - పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్‌కు ఆదేశం.**

**మహబూబ్‌నగర్ రూరల్ మండలం గాజులపేట గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.**

మహబూబ్‌నగర్ :గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన కలెక్టర్, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే నిధులు వినియోగించినట్లు గుర్తించారు. అలాగే, పంచాయతీ కార్యదర్శి చూపించిన కొన్ని తీర్మానాలు నకిలీవి గా ఉన్నట్లు పరిశీలనలో తేలింది. రికార్డుల నిర్వహణకు సంబంధించిన పత్రాలు కూడా సక్రమంగా లేవని కలెక్టర్ గుర్తించారు. దీంతో గాజులపేట పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రామపంచాయతీ నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దోమల నివారణ కోసం వినియోగించే ఫాగింగ్ మిషన్ల వివరాలు, వాటి సంఖ్య, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను కూడా ఆమె పరిశీలించారు.

అనంతరం గాజులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం ఏ పాఠ్యాంశం జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బయాలజీ చదువుతున్నామని తెలపగా, చదువు ఎలా సాగుతోంది, ఉపాధ్యాయులు



పాఠాలను బాగా బోధిస్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు.

పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

### అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనం సీజ్‌కు ఆదేశం

గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనాన్ని కలెక్టర్ గుర్తించారు. గ్రామంలోని బెల్ట్‌షాపులకు అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అలాగే, అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి బాధ్యులైన వారి లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్, ఎం.పి.డి. ఓ , ఎం.పి. ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 18 మంగళవారం : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు, ప్రజా నాయకుడు అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి

**-విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు**

**-ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**-సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు: యూఎస్ఎఫ్ఐ**

దుండిగల్, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు. షాపూర్‌నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం లభించేలా పరిస్థితులు మారుతున్నాయని చంద్రకాంత్ ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై విద్యా ఖర్చుల భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చంద్రకాంత్ హెచ్చరించారు.

# ఆరుతడి పంటలపై రైతులు మొగ్గు చూపాలి

వీపనగండ్ల ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : వీపనగండ్ల మండల కేంద్రంలోని తుముకుంట గ్రామంలో తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారి దాకేశ్వర్‌గౌడ్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూరాల, బీమా నీటిని ఆరుతడి పంటలకు మాత్రమే అందించడం జరుగుతుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు మినుము, వేరుశనగ, ఆయిల్‌పామ్, కూరగాయల పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. మినుములో వీఆర్ఎన్--8 రకం 70--80 రోజుల్లో చేతికొచ్చి ఎకరాకు 7--9 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. వేరుశనగలో కే--6, వశిష్ట రకాలను సాగు చేస్తే 110 రోజుల్లో పంట చేతికొచ్చి ఎకరాకు 10--14 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చన్నారు.ఆయిల్‌పామ్ పంటకు తక్కువ నీటితో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. సుమారు 25--30 ఏళ్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉండటంతో పాటు



ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ సబ్సిడీ అందిస్తోందన్నారు. కూరగాయల్లో మిరప, టమాట, బెండ తదితర పంటలను సాగు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా తుంకుంట గ్రామంలో ఆరుతడి పంటలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో దాకేశ్వర్‌గౌడ్, ఏఈవో నారియా నాయక్, ఆయిల్‌పామ్ క్లస్టర్ అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## కృష్ణా మండలంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (DTF)

# సభ్యత్వ నమోదు ప్రచారం

**ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరమౌతాయి.**

**21 నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగే ఖూజా ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయండి.**

**పోరాటాలా ద్వారానే DA,PRCని సాధించుకుందాము**



విజన్ ఆంధ్ర ఆగస్టు 18 కృష్ణా మండలం : నేడుఖూ సభ్యత్వ నమోదు ప్రచారం పలు స్కూళ్లలో జరిగింది. ఈ ప్రచారానికి ఉపాధ్యాయుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ఖూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిలర్ పరంధాములు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఈ నెల 21వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో యుఎస్పీసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ధర్నాను నిర్వహిస్తున్న విషయం తెలిసింది. ఆ ధర్నాకు ఉపాధ్యాయులంతా భారీగా కదిలి వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఒక స్పష్టమైన ప్రాపంచిక దృక్పథంతోటి సమాజంలో అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారానే అది నెరవేరుతుందని,ఆ పోరాటంలో భాగమైన డిటిఎఫ్ ను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు డిటిఎఫ్ లో చేరాలని డిటిఎఫ్ నాయకులు మాట్లాడారు. 21వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా 29న హైదరాబాద్‌లో జరిగే ధర్నా అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ మాసంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిస్తామని ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని డిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులకు విన్నవించారు. జూరా రద్దు చేసే దాకా 317 జీవో సమస్యలు పరిష్కారం అయ్యేదాకా,6 డి ఏ ల్యూ=జ ఇచ్చేదాకా, విద్యారంగానికి 15% బడ్జెట్ ఇచ్చే దాకా ఉపాధ్యాయులు పోరాట పథంలోనే ఉండాలని ఖూ అభిప్రాయమని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సూచించారు

# తాడూరులో మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 18 మంగళవారం : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. రాకొండ గ్రామానికి చెందిన నాగి బంగారమ్మ (43) హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. తాడూర్ గ్రామానికి చెందిన ఎన్ముపోతుల భీమయ్య (38) నిందితుడిగా గుర్తింపు. గత నాలుగేళ్లుగా బంగారమ్మతో భీమయ్యకు పరిచయం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బంగారమ్మ తన పొలం విక్రయించిన సమయంలో భీమయ్య కొంత నగదు అప్పుగా తీసుకున్నట్లు సమాచారం. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని బంగారమ్మ కొంతకాలంగా భీమయ్యను అడుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇవ్వకూడదనే ఉద్దేశంతో బంగారమ్మను హత్య చేయాలని భీమయ్య పథకం వేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆగస్టు 15న డబ్బుల విషయమై మాట్లాడేందుకు బంగారమ్మను తన పొలం వద్దకు రావాలని భీమయ్య పిలిచినట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో పొలం వద్దకు వెళ్లిన బంగారమ్మతో డబ్బుల విషయమై భీమయ్యకు గొడవ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బొలెరో వాహనంతో బంగారమ్మను ఢీకొట్టి, ఆమెపై నుంచి రెండుసార్లు వాహనం నడిపినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో బంగారమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు




పోలీసులు పేర్కొన్నారు.దర్యాప్తులో నిందితుడు భీమయ్యను ఆగస్టు 18న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి టీఎస్ 31 ఆర్ 4888 నంబర్ గల బొలెరో వాహనం, వివో వై39 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మృతురాలికి చెందిన రెండు బస్ టికెట్లు, ఆధార్ కార్డు, చేతి సంచిని కూడా పోలీసులు రికవరీ చేశారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సీఐ అశోక్‌రెడ్డి, తాడూర్ ఎస్సై రాములు, కానిస్టేబుల్ రమేష్, తో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి

ముథోల్:18ఆగస్టు:విజన్ ఆంధ్ర ముథోల్ : మండల కేంద్రంలోని నయా బాది చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని గౌడ సంఘ నాయకులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాడారన్నారు. ఆయన ధైర్యం పోరాట స్పూర్తి నాయకత్వం లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దీంతో గౌడ సంఘ నాయకుల పిలుపుమేరకు హైదరాబాద్ పట్టణంలోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముథోల్ నియోజకవర్గం గౌడ సంఘ నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు.

# తహసిల్దార్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేయాలి



ముథోల్:18ఆగస్టు: విజన్ ఆంధ్ర :కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడకండి రమాదేవి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబా ల ఆడపిల్లకు ఆర్థిక భరోసా కల్పించే పథకాల నిలిపివేయడం ఏమిటని విమర్శించారు. పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ శ్రీలత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు బండారి గంగాధర్, కాసారం శ్రీకాంత్, రాథోడ్ గణపతి, తులసి రామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా,రాస్తారోకోలు చేసే అర్హత BRS పార్టీకి లేదు మదనపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్

కొత్తకోట ఆగస్టు 18 ( విజన్ ఆంధ్ర) : కొత్తకోట : కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లెపాగ ప్రశాంత్ మాట్లాడుతూ నిన్నటి రోజున బీ=ూ పార్టీ వాళ్లు చేసిన రాస్తారోకో మరియు ధర్నాకు అర్థం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు ఒక న్యాయవాది షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మికి ఎలాంటి చట్టబద్ధత లేదని కోర్టులో పిటిషన్ వేయడం జరిగింది దానికి బీ=ూ పార్టీ వాళ్ళు రాస్తారోకోలు ధర్నాలు చేస్తున్నారు వారు గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారు వారు షాది ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మికి ఎలాంటి చట్టబద్ధత చేశారో తెలపాలని ఈ సందర్భంగా తెలియజేశారు కానీ అలాంటివి ఏమి చేయకుండా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు మీరు చేస్తున్న చిల్లర రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచ్పల్లి యాదవ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు దేశీ పెంటన్న యాదవ్, మాజీ కొత్తకోట పట్టణ అధ్యక్షుడు మేస్త్రి



శ్రీనివాసులు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి, కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చీజీ. బోయేజ్, కౌన్సిలర్ వీ. సంజీవులు, కో ఆప్షన్ సభ్యులు హఫీస్, మాజీ కో ఆఫీసర్ సభ్యులు జీవీ. మీషేక్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్,జీఖ. రాజు, ముజీబ్, నరేందర్ సాగర్, బాలరాజ్ యాదవ్, జనార్దన్ గౌడ్, నాయకులు నవీన్ రెడ్డి దిలీప్ రెడ్డి, +వీ= సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్, కొత్తకోట సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బిజినపల్లి మండలం ఇప్పల తండాలో మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

బిజినపల్లి రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) ఆగస్టు 18 మంగళవారం : బిజినపల్లి మండలం ఇప్పలపల్లి తండాలో మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

భూమి కౌలు విషయంలో విభేదాలే హత్యకు కారణమని పోలీసుల వెల్లడించారు. మృతురాలి బంధువైన కరావత్ హీరమ్మ ఏ హీరి హత్యకు పాల్పడినట్లు పోలీసుల గుర్తింపు, భూమిలో తనకు వాటా, కౌలు ఇవ్వడం లేదన్న కోపంతో హత్యకు కుట్ర

ఆగస్టు 15 రాత్రి మృతురాలి ఇంటికి వెళ్లిన నిందితురాలు, సారాయి తాగుదామని చెప్పి మృతురాలిని నిద్రలేపి మృతురాలు నిద్రలోకి వెళ్లిన తర్వాత కత్తితో గొంతు కోసి హత్య, అనంతరం మృతురాలి వద్ద ఉన్న వెండి కడియాలు, కాళ్లగొలుసులు అపహరించి తన ఇంట్లో దాచిన నిందితురాలు, పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించిన బిజినపల్లి పోలీసులు. నాగర్కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు మీడియాకు కేసు వివరాల వెల్లడించారు. కేసు ఛేదనలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్ఐ షంషాదిన్, కానిస్టేబుళ్లు భీముదు, రమేష్ పాల్గొన్నారు

# నాగర్కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ, సైన్స్ పీజీ కళాశాలలో యువ ఆపద మిత్రపై అవగాహన కార్యక్రమం

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 18 మంగళవారం : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నాగర్కర్నూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 నుంచి 40 ఏళ్ల యువత యువ ఆపద మిత్ర పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలనీ జిల్లా కార్యదర్శి, స్కౌట్ మాస్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. విపత్తులు సంభవించినప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందించే అవ కాశం, రాష్ట్ర విపత్తు స్పందన దళం ఆధ్వర్యంలో యువ ఆపద మిత్రలకు ప్రత్యేక శిక్షణ, రూ.10 వేల విలువైన కిట్, రూ.5 లక్షల జీవిత బీమా అందజేస్తారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా శిక్షణ పొందిన సర్టిఫికెట్ కూడా అందజేస్తారని వెల్లడించారు. యువ ఆపద మిత్ర పథకంలో చేరి సమాజ సేవతో పాటు దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లా డుతూ... పథకంలో చేరడం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత పెరుగుతాయి. ప్రతి విద్యార్థి యువ ఆపద మిత్ర పథకంలో చేరాలని సూచన చేశారు. పథకానికి సంబంధించిన వివరాలను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు భర్తీ చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ డిమాండ్

కొత్తకోట ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే భర్తీ చేయాలని జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 20న జరిగే మహా ధర్నా కరపత్రను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు కావస్తున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సన్నగిలుతున్నాయని నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత ఆకాంక్షలతో రాజకీయాలు చేస్తున్నాయని ప్రభుత్వ కొలువులు నియమాకలను చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాల విభాగాల్లో లక్షల్లో కొలువులు ఖాళీగా ఉన్నాయని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీతో 2014లో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నప్పటికీ హామీకి అధిగతి లేదని ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే యువతకు సమాధానం చెప్పడం లేదని ఆయన చెప్పారు కేంద్ర మంత్రిత్వ శాఖలో 10 లక్షల పోస్టులు దాదాపుగా ఖాళీగా ఉ



న్నాయని మోడీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఐటీ రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నెరవేరలేదని మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కు అప్పగిస్తూ ఉద్యోగాలను కుదించేస్తుందని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించారు స్వయంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో నిరుద్యోగులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే నిరుద్యోగుల బతుకు మారుతుందని భరోసా ఇచ్చారని మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని నేటికీ అమలుకు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖా ఖాళీలు ఉంటే 7437 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదని నోటిఫికేషన్లు కూడా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ హాస్టల్లో మగ్గిపోతున్న యువత ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో ప్రతి ఏడాది అన్ని ప్రభుత్వ శాఖలలో సుమారు 9000 మంది పదవీ విరమణ పొందుతున్నారని ఈ విధంగా రాష్ట్రంలో రెండు లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని భర్తీ చేయాల్సి ఉ న్నప్పటికీ ప్రభుత్వం నియమాకాలు చేపట్టకుండా కాలం వెళ్లదీస్తుంది ఆయన విమర్శించారు డీఎస్సీ జెఎల్ డిఎల్ గ్రూప్ -1,2,3, 4ల తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఉ ద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నెలకు 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ పి వెంకటేష్ డి ఆశన్న జి రాజు ఏ నరసింహ యు నరేష్ పి రాజు తదితరులు పాల్గొన్నారు



## చౌటకూర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### – విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

చౌటకూర్ ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన చౌటకూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా ప్రతిష్టించనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం నాయకులు సంప్రదాయబద్ధంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, బహుజన రాజ్యాధికారం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆ మహనీయుని పోరాట చరిత్రను భావితరాలకు సజీవంగా అందించవచ్చని తెలిపారు. త్వరలోనే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్కల రాం రెడ్డి, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, అభిలాష్, గ్రామస్తులు జాఫర్, గాండ్ల శీను, మరియు గౌడ సంఘం నాయకులు, యువకులు, గ్రామ ప్రముఖులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సంధ్య కిరణ్మై

మల్దకల్ ఆగస్టు 18 విజన్ ఆంధ్ర బ్యూరో) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అన్ని లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వైద్య సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సంధ్య కిరణ్మై ఆదేశించారు.

మంగళవారం మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగ పలు రికార్డులను పరిశీలించి, ఆరోగ్య సేవల అమలుపై సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అన్ని ఇమ్యునైజేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, అసంక్రమిత వ్యాధుల (ఎన్సీడి) స్క్రీనింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గర్భిణీల ఏఎన్సీ నమోదును సకాలంలో పూర్తి చేయడంతో పాటు, క్షయ, కుష్ఠ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను కూడ నిర్దేశిత గడువులోగ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎచ్ఎన్ఓ. వరలక్ష్మి పాల్గొన్నారు.

## గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వరికోల్ గ్రామంలో ఘన నివాళులు

నడికూడ మండల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని ధైర్యంగా ఎదిరించి, గోల్కొండ కోటపై స్వరాజ్య జెండాను ఎగురవేసిన వీరయోధుడు, ప్రజా నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఆయన వీరత్వం, పోరాట స్ఫూర్తి, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి నేటి తరానికే కాదు, భావితరాలకు కూడా స్ఫూర్తిదాయకం ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో వరికోల్ గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సమ్మయ్య గౌడ్, తాళ్ల పెల్లి హరికృష్ణ గౌడ్ తాళ్లపల్లి ముండయ్య గౌడ్ పోశాల సుదర్శన్ గౌడ్ పోశాల రాజు గౌడ్ రాజేందర్ గౌడ్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ తాళ్లపల్లి రఘుపతి గౌడ్ ఓల్లాల మల్లయ్య గౌడ్, గౌడ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తాడిచర్ల పీహెచ్‌సీని 24 గంటలు నడపాలి

### కలెక్టర్‌కు సర్పంచ్ బండి స్వామి వినతి

మల్హార్, ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : తాడిచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని గ్రామ సర్పంచ్ బండి స్వామి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం మండలంలో కలెక్టర్ పర్యటించిన సందర్భంగా సర్పంచ్ ఆయన్ను కలిసి ఆసుపత్రి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తాడిచర్ల పరిసర ప్రాంతాలైన మల్లారం, చిన్నతుండ్ల, పెద్దతుండ్ల సహా సుమారు 20 వేల జనాభాకు ఈ ఆసుపత్రే దిక్కని తెలిపారు. రాత్రివేళల్లో వైద్యులు, అత్యవసర సేవలు లేకపోవడం వల్ల ఇటీవల ఇద్దరు వ్యక్తులు సమయానికి వైద్యం అందక మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల ప్రాణాలు పోకుండా ఉండాలంటే ఇక్కడ 24 గంటల సేవలు అత్యంత అవసరమన్నారు. అలాగే సెల్లార్/లింటెల్ లెవల్‌లో నిలిచిపోయిన సబ్–సెంటర్ భవన నిర్మాణాన్ని, పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య కేంద్ర అతిథి గృహాన్ని (గెస్ట్ హౌస్) వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఏజెన్సీ బంద్‌కు ఝరి రాయి సెంటర్ సంపూర్ణ మద్దతు

### -తుడుం దెబ్బ పిలుపుతో రేపు ఏజెన్సీ బంద్

గాదిగూడ, ఆగస్టు 18(విజన్ ఆంధ్ర): ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తుడుం దెబ్బ ఇచ్చిన ఏజెన్సీ సంపూర్ణ బంద్ పిలుపునకు గాదిగూడ మండలంలోని ఝరి రాయి సెంటర్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌ను విజయవంతం చేసేందుకు ఆదివాసీ ప్రజలు, నాయకులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సార్మేడి మండాడీ దౌలత్‌రావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కులు, ఉద్యోగ అవకాశాల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల విషయంలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేసి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గితేధర్ కొడప జాకు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మాడావి చంద్రహరి, పూసం బాధిరావు, పైకు పటేల్, సాధశివతో పాటు పలువురు ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

# "ఘనంగా ఎడ్మ కిష్టారెడ్డి 6వ వర్ధంతి"

### "విద్య కోసం 5 ఎకరాలు ఇచ్చిన దాత... - నేటికీ ప్రజల గుండెల్లో సజీవం"





విజన్ ఆంధ్ర,కల్వకుర్తి, ఆగస్ట్ 18: కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజానేత స్వర్గీయ ఎడ్మ కిష్టారెడ్డి 06వ వర్ధంతి సంస్మరణ దినోత్సవం మంగళవారం కన్నీటితో, భక్తితో ఘనంగా నిర్వహించారు. ఎడ్మ కిష్టన్న అభిమానులు, కుటుంబ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు ఒక్క తాటిపైకి వచ్చి ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు. తెల్లవారుజాము నుంచే కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తా కిష్టన్న అభిమానులతో కిటకిటలాడింది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి, అగరొత్తులు వెలిగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ అనే తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు సైతం తరలివచ్చారు. "ఎడ్మ కిష్టారెడ్డి అమర్ రహే" అంటూ నినాదాలతో చౌరస్తా మారుమోగింది. నివాళులర్పించిన నాయకులు ఆయన చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకున్నారు. "కిష్టన్న అంటేనే కల్వకుర్తి అభివృద్ధి. ఆయన హయాంలో ఊరూరా రోడ్లు, తాగునీటి పథకాలు, స్కూళ్లు, ఆసుపత్రులు వచ్చాయి. ఈ పాఠశాల కోసం ఎడ్మ కిష్టారెడ్డి తన సొంత 5 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారు. ఆ భూమిలోనే నేడు వందలాది ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఒక విద్యార్థి కన్నీళ్లతో "మాకు చదువు కోసం స్థలం ఇచ్చిన దేవుడు ఎడ్మ సార్. ఆయన లేకపోతే మేము ఇలా చదువుకునే వాళ్లం కాదు" అని చెప్పారు.

#### కుటుంబం నుంచి సమాధి వద్ద నివాళి

కుటుంబ సభ్యులు ఎడ్మ సత్యం, ఎడ్మ వేణు మరియు ఇతర కుటుంబ సభ్యులు కల్వకుర్తిలోని ఎడ్మ కిష్టారెడ్డి సమాధి వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. "నాన్నగారు చూపిన బాటలోనే ప్రజాసేవ చేస్తాం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం" అని వారు అన్నారు.

#### కంటతడితో గుర్తుచేసుకున్న ప్రజలు

ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కిష్టారెడ్డి వ్యక్తిగతంగా చేసిన సహాయాలను ప్రజలు వర్ధంతి రోజు కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు. ఒక వృద్ధ రైతు "మా కొడుకు ఉద్యోగానికి ఆయనే సహాయం చేశాడు. ఆయనలాంటి నాయకుడు మళ్లీ పుట్టడు" అని చెప్పి కన్నీరు పెట్టుకున్నారు.

యువకులు "మాకు రాజకీయాలపై అవగాహన, నిస్వార్థ సేవ అంటే ఏమిటో నేర్పింది కిష్టన్ననే" అన్నారు.

నియోజకవర్గం వ్యాప్తంగా

కల్వకుర్తి తో పాటు మండలాల్లో కూడా అభిమానులు చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## మల్హర్‌లో కలెక్టర్ రాహుల్ శర్మ

# సుడిగాలి పర్యటన

- కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరిక
- భూసేకరణ ప్రక్రియ, డేంజర్ జోన్ విచారణ వేగవంతం చేయాలని స్పష్టీకరణ

మల్హర్, ఆగస్టు 18 విజన్ ఆంధ్ర : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన కాటారం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రవీందర్‌తో కలిసి మండల పరిధిలోని దుబ్బగట్టు కేజీబీవీ (మల్లారం జీపీ), తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల వసతులు, విద్యాబోధనపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తాడిచర్ల పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మందుల లభ్యతను కలెక్టర్ పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిరంతరం అందుబాటులో ఉండాలని, పాము, తేలు కాటుకు అవసరమైన అత్యవసర ఔషధాలను సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ సమస్యలపై చర్చించారు. రైతులకు ఇబ్బంది లేకుండా నిబంధనల ప్రకారం భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. అలాగే తాడిచర్ల డేంజర్ జోన్‌కు సంబంధించిన విచారణను త్వరితగతిన ముగించి, నివేదికల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఆర్డీవో రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, డీటీ ఇమామ్ బాషా, వైద్యాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కుంటాల జలపాతాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారుస్తాం

### - ఐటీడీఏ పీవో మంద మకరందు

బోథ్, ఆగస్టు 18. (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కుంటాల జలపాతాన్ని మంగళవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు సందర్శించారు. ఈ సందర్భంగా కుంటాల జలపాతం పరిసర ప్రాంతాలను పరిశీలించి, అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. కుంటాల జలపాతం ప్రకృతి సోయగాలకు నిలయంగా ఉందని, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపడతామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు తెలిపారు. ముఖ్యంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను దశలవారీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కుంటాల జలపాతం వద్ద పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు సురక్షితమైన, సౌకర్యవంతమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి పరిరక్షణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పర్యాటక అభివృద్ధి చేపట్టడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. కుంటాల జలపాతం కేవలం రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచ పర్యాటక పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంద మకరందు తెలిపారు. స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎకో టూరిజం కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రకృతి అందాలను కాపాడుకుంటూనే పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పెరగడంతో పాటు గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. కుంటాల జలపాతం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు కుంటాల జలపాతం పరిసర ప్రాంతాలను పరిశీలించి, పర్యాటకుల సౌకర్యాలు, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై వివరాలు సేకరించారు.

## ఏజెన్సీ ఉద్యోగాలపై అన్యాయాన్ని నిరసిస్తూ 19న ఏజెన్సీ బంద్

నార్నూర్, ఆగస్టు 18(విజన్ ఆంధ్ర): షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో బుధవారం (ఆగస్టు 19) రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో తుడుం దెబ్బ నాయకులు బంద్ పోస్టర్‌ను విడుదల చేసి, వివిధ శాఖల అధికారులు, వ్యాపార వర్గాలకు బంద్‌కు సహకరించాలని వ్రాతపూర్వకంగా సమాచారం అందించారు. షెడ్యూల్ ప్రాంతంలోని 29 శాఖల్లో అమలవుతున్న ఉద్యోగ నియామకాలను, జీవో 3తో సహ ఏజెన్సీ ఉద్యోగాలన్నింటినీ కలిపి ప్రత్యేక చట్టం రూపొందించాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో జీవో 109 ప్రకారం ఆదివాసీలకు 75 శాతం వాటా కల్పించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఋజ నిర్వహించాలని, ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకు సిబ్బంది, వ్యాపారులు, వాణిజ్య వర్గాలు బంద్‌కు సహకరించాలని కోరారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలు, మండల ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అడా శ్రీరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్‌రావ్, డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేందుర్ దీపక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు అర్క గోవింద్, ప్రధాన కార్యదర్శి సేడ్మకి వినోద్, స్థానిక నాయకులు మడావి ఆనంద్‌రావు, పుసం రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా లోకారి కే గ్రామం

### మాన్కుబాయి అంత్యక్రియలకు గ్రామస్తుల నుంచి రూ.12,575 ఆర్థిక సహాయం



గాదిగూడ, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : ఐక్యతకు చిరునామాగా నిలిచిన లోకారి కే గ్రామం మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. గ్రామానికి చెందిన మరప మాన్కుబాయి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందగా,ఆమె కుటుంబాన్ని ఒంటరిగా వదలకుండా గ్రామస్తులంతా ఏకమయ్యారు. అంత్యక్రియల నిర్వహణ కోసం గ్రామస్థుల విరాళాలతో రూ.12,575 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి కుటుంబానికి గ్రామస్థుల సహకారంతో చేయూత అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఆపద సమయంలో పరస్పరం అండగా నిలవడమే గ్రామ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. సహాయ కార్యక్రమంలో మెస్రం భీంరావ్ పటేల్, మెస్రం జగ్గేరావ్ దేవారి, మండాడి దౌలత్‌రావ్ కారోబారి, తొడసం సోము మహాజన్, కొడప కాశీరం, పర్చకి కాశీరం, సిడం రాము, సర్పంచ్ మండాడి పుష్పలత జాకు, ఆత్రం చందు (ఉపసర్పంచ్), కొమురం భీం యూత్ అధ్యక్షుడు వేడ్మా జ్యోతిరాం, సిడాం అంబురావ్, తొడసం పాండురంగ్, కిరణ్, రాజు, సీతారం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## "ఆర్టీసీ ఉద్యోగాల సర్టిఫికెట్ వెరిఫికేషన్"

- "ఉమ్మడి జిల్లా నుంచి 84 మంది అభ్యర్థులకు అవకాశం"
- "పారదర్శకంగా నిర్వహించాలని ఎస్పీ డి.జానకి ఆదేశం"

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 18:

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు శుభవార్త. ఆర్టీసీ డ్రైవర్, శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభమైంది.

ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన ఈ ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

5 జిల్లాల నుంచి 84 మంది

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని 5 జిల్లాల నుంచి మొత్తం 84 మంది అభ్యర్థులు ఈ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వీరిలో 64 మంది డ్రైవర్ పోస్టులకు, 20 మంది శ్రామిక్ పోస్టులకు ఎంపికయ్యారు.

జిల్లాల వారీగా ఎంపికైన వారు:

- మహబూబ్‌నగర్: 21 మంది
- నాగర్‌కర్నూల్: 21 మంది
- వనపర్తి: 14 మంది
- గద్వాల: 14 మంది



- నారాయణపేట: 14 మంది

ఉదయం నుంచే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, విద్యార్హత, కుల, నివాస ధ్రువపత్రాలతో పోలీస్ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులు ఒక్కొక్కరి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వెరిఫై చేశారు.

ఎస్పీ కీలక సూచనలు

వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ "ఈ ఉద్యోగాలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవి. అర్హులైన వారికే అవకాశం దక్కేలా చూడాలి. ఎలాంటి మధ్యవర్తులను, బ్రోకర్లను నమ్మవద్దు. ఏమైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించండి" అని హెచ్చరించారు. ప్రక్రియ అంతా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదని ఆమె స్పష్టం చేశారు.

సీనియర్ అధికారులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో AR అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ్యూ రుక్మిణీ భాయ్, RIలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వెరిఫికేషన్ పూర్తైన వెంటనే ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేసే ప్రక్రియ చేపడతామని అధికారులు తెలిపారు. దీంతో ఎంపికైన అభ్యర్థులు, వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



# రైతులకు బయోడిగ్రేడబుల్ స్టిక్కీ ట్రాప్స్‌పై అవగాహన

చౌటకూర్ ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం కేంద్రంలో పంటల్లో చీడపీడల నివారణకు ఉపయోగపడే బయోడిగ్రేడబుల్ స్టిక్కీ ట్రాప్స్, ల్యూర్‌లపై విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ధృతి, ఎస్తేర్, శ్రీనిధి, రితిక కలిసి స్థానిక రైతు భూపాల్ పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బయోడిగ్రేడబుల్ స్టిక్కీ ట్రాప్స్, ల్యూర్‌ల వినియోగం మరియు వాటి ప్రయోజనాల గురించి క్షేత్రస్థాయిలో వివరించారు.పంటలను ఆశించే హానికర పురుగులను ముందస్తుగా గుర్తించేందుకు, వాటి ఉధృతిని నియంత్రించేందుకు ఈ స్టిక్కీ ట్రాప్స్, ల్యూర్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వీటి ద్వారా పురుగుల తీవ్రతను గమనించి, అవసరానికి అనుగుణంగా తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చని సూచించారు. పర్యావరణానికి మేలు చేసే ఇలాంటి పద్ధతులను పాటించడం వల్ల పంటల రక్షణతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు.

# బొమ్మరెడ్డిగూడెంలో ఫారం పాండ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

చౌటకూర్, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం మండల ఎంపీడీవో శంకర్, ఉపాధి హామీ ఏపీవో రామ్మోహన్‌తో కలిసి పర్యటించారు. గ్రామంలో వి.బి.జి. రాంజీ పథకం కింద కొనసాగుతున్న పంట కుంటల పనులను పరిశీలించారు.అనంతరం గ్రామంలోని డీఎన్‌టీ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల మట్టం పెంచేందుకు పంట కుంటలు, ఊట కుంటలు, ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పంటలకు అవసరమైన నీటి సదుపాయం కల్పించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల ద్వారా పంట కుంటలు, ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, బోరుబావుల రీచార్జ్ నిర్మాణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేలా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి కృష్ణ, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు సందీప్, నాగరాజు, అంగన్‌వాడీ టీచర్ గీత తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు సభ్యులుంటే.. ఇద్దరికే రేషన్ బియ్యం!

**- రేషన్ డీలర్‌ను ప్రశ్నిస్తే ఇద్దరికే వస్తుందని సమాధానం**

**- అధికారులకు లబ్ధిదారుడి ఫిర్యాదు.. న్యాయం చేయాలని వేడుకోలు**

దౌల్తాబాద్,ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర) : రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ దౌల్తాబాద్ మండలం మాచినపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన సత్తయ్య అధికారులకు ఫిర్యాదు చేశారు. తన రేషన్ కార్డులో ముగ్గురు కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నప్పటికీ డీలర్ భూషణం ఇద్దరికి మాత్రమే రేషన్ బియ్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై రేషన్ డీలర్ భూషణం ను ప్రశ్నించగా.. ఇద్దరికే బియ్యం వస్తుందని సమాధానం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. మాచిన్పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తున్న రేషన్ బియ్యం తమకు ఎంతో ఆధారంగా ఉందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పూర్తి పరిమాణంలో, పారదర్శకంగా బియ్యం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.



ముగ్గురు సభ్యులున్నా.. ఇద్దరికే?

తన రేషన్ కార్డులో మొత్తం ముగ్గురు కుటుంబ సభ్యులు ఉన్నారని ఫిర్యాదుదారుడు తెలిపారు. అయితే గత మూడు నెలలుగా రేషన్ షాపు నంబర్ 3808001కు వెళ్లినప్పుడు తనకు ఇద్దరు సభ్యులకు మాత్రమే బియ్యం ఇస్తున్నారని ఆరోపించారు. మూడో సభ్యుడికి ఎందుకు బియ్యం ఇవ్వడం లేదని డీలర్‌ను ప్రశ్నించగా.. తమకు ఇద్దరికే బియ్యం వస్తుందని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

విచారణ జరిపి న్యాయం చేయాలి

ముగ్గురు సభ్యులు ఉన్న రేషన్ కార్డుకు ఇద్దరికి మాత్రమే బియ్యం అందుతున్న అంశంపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపించాలని లబ్ధిదారుడు కోరుతున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యంలో కోతలు లేకుండా పూర్తి పరిమాణంలో పంపిణీ జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# నెల్లుట్లలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

లింగాల గణపురం ఆగస్టు 18 ( విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం అధ్యక్షులు అంబాల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు మొగులగోని శ్రీను గౌడ్, కార్యదర్శి గుర్రం వెంకటేష్ గౌడ్తో పాటు కొయ్యాడ చిన్న సోమయ్య గౌడ్, బత్తిని బిక్షపతి గౌడ్, కొయ్యాడ రాంచంద్రం గౌడ్, బెల్లంకొండ సోమనాదం గౌడ్, కుర్రేముల చక్రపాణి గౌడ్, కుర్రేముల లక్ష్మీనారాయణ గౌడ్, కొయ్యాడ రామలింగం గౌడ్, కొయ్యాడ రాంచెట్టయ్య, గుర్రం బాలరాజు గౌడ్, బత్తిని వీరాస్వామి గౌడ్, కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, కొయ్యాడ అనీల్ గౌడ్, కొయ్యాడ యోగి రాజు గౌడ్, కుర్రేముల ఉదయ్ కుమార్ గౌడ్, వంగ ఎల్లయ్య గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, కుర్రేముల మధుసూదన్ గౌడ్, కొయ్యాడ కిరణ్ గౌడ్, రావుల భద్రయ్య గౌడ్, చెరుకు మల్లేశం గౌడ్, గానగణ సత్యనారాయణ గౌడ్, కుర్రేముల రమేష్ గౌడ్, మాచర్ల మహేందర్ గౌడ్, మాచర్ల కుమార్ గౌడ్, కొయ్యాడ రమేష్ గౌడ్, కొయ్యాడ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'గడువులోపు పనులు పూర్తి చేయాలి'

**- అదనపు కలెక్టర్ చంద్రయ్య**

మందమర్రి, ఆగస్టు 18 (విజన్ ఆంధ్ర): క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,డీఈ సాయి కిరణ్,ఏఈ ఆశ్రిత్ లతో కలిసి పరిశీలించారు. అలాగే అమ్మ గార్డెన్ ఏరియాలో నిర్మిస్తున్న అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగు పరచాలని కమిషన్ మురళి కృష్ణను ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్,వర్క్ ఇన్స్పెక్టర్ అవినాష్,కాంట్రాక్టర్ అనిల్,రాజేష్ ఉన్నారు.



# కష్టపడి పనిచేసే సంకల్పం ఉంటే అసాధ్యం అనేది ఏది లేదు

**సైకాలజిస్టు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, యోగా మాస్టర్, హైదరాబాద్ఎస్ సాంబమూర్తి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 18 : లక్ష్యం, సరైన ప్రణాళిక, కష్టపడి పనిచేసే సంకల్పం ఉంటే అసాధ్యం అనేది ఏదీ లేదని హైదరాబాద్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్ యోగా మాస్టర్ సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాల జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి వారానికి 168 గంటలు ఉంటాయని,ఈ సమయాన్ని చదువు, నైపుణ్యాల అభివృద్ధి, ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి రోజును ఉత్సాహంతో, స్పష్టమైన లక్ష్యంతో, ప్రణాళికతో ప్రారంభించాలని, సమయాన్ని విలువైనదిగా భావించి ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సందేహాలు వచ్చినప్పుడు అధ్యాపకుల మార్గదర్శకత్వం తీసుకోవడానికి ఎప్పుడూ వెనుకాడవద్దని,వారి



సూచనలు, మీ కృషి కలిసి విజయానికి మార్గం చూపుతాయన్నారు. మిమ్మల్ని మీరు నమ్మండి, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కష్టపడి పనిచేస్తే మీ భవిష్యత్తు తప్పకుండా ప్రకాశవంతంగా ఉంటుందని,విజయం అదృష్టంతో కాదని నిరంతర కృషితో సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డితో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.